నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

హైదరాబాద్ శుక్రవారం 27-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 130 పేజీలు:6 వెల: రూ.1/-

3900 మంది ఉద్యోగులను తొలగించనున్న ఐబీఎం

న్యూయార్క్, జనవరి 26: సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రముఖ మల్టీనేషనల్ టెక్ కంపెనీలైన గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. మరింత మందిని వదిలించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. తాజాగా ఈ జాబితాలో ఐటీ దిగ్గజం ఐబీఎం కూడా చేరింది. కంపెనీలోని 3900 మంది ఉద్యోగులను తీసేస్తూ నిర్ణయం తీసుకున్నది. వార్షిక నగదు లక్ష్యాలు తగ్గడంతోపాటు కొన్ని అసెట్ డివెస్ట్‌మెంట్ల కారణంగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.5 శాతం మాత్రమేనని తెలిపింది. అయితే క్లయింట్-ఫేసింగ్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో నియామకాలు కొనసాగిస్తామని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జేమ్స్ కవనాగ్ వెల్లడించారు.

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాద్యం భయాల నేపథ్యంలో ఐటీ కంపెనీలు క్రమంగా ఖర్చులను తగ్గించుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తూ వస్తున్నాయి. దీంతో అమెజాన్‌లో 18 వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోగా, మెటా 11 వేలు, గూగుల్ 12 వేలు, మైక్రోసాఫ్ట్ 10 వేల మందిని తొలగించాయి.

ప్రగతి భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, జనవరి 26: 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, నవీన్ రావు, శంభీపూర్ రాజు, మధుసూధనా చారి, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి టీచర్ల బదిలీలు.. జీవో జారీ చేసిన సర్కారు

హైదరాబాద్, జనవరి 26: రాష్ట్రంలో శుక్రవారం నుంచి టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీవో నంబర్ 5ను గురువారం జారీ చేశారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు, మాన్యువల్‌గా పదోన్నతులు జరగనున్నాయి. రేవు కేటగిరీ ఖాళీలు, ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి అర్హులైన స్కూల్ అసిస్టెంట్స్ సీనియారిటీ జాబితాలు ఆన్‌లైన్‌లో ప్రకటిస్తారు.

28 నుంచి 30 వరకు బదిలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తుల హార్డ్ కాపీలను ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత టీచర్లు సంబంధిత ఎమ్?ఈవోలకు.. మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు.. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డీఈవోకు.. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2లోపు సమర్పించాలి.

వైద్య, ఐటీ రంగాల్లో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు: గవర్నర్ తమిళిసై



హైదరాబాద్, జనవరి 26:శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ ఎన్నో రంగాల్లో దూసుకుపోతున్నదని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. వైద్య, ఐటీ రంగాల్లో నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. దేశంలోని అన్ని నగరాలకు హైదరాబాద్‌తో కనెక్టివిటీ ఉందన్నారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గవర్నర్ తమిళిసై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన దేశం మనదని చెప్పారు. మేధావులు, మహోన్నత వ్యక్తులు మన రాజ్యాంగం రూపొందించారని తెలిపారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ ఎంతో అంకితభావం కనబరిచారని వెల్లడించారు. రాజ్యాంగం ప్రకారమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని చెప్పారు. తెలంగాణకు విశిష్టమైన చరిత్ర ఉన్నదని చెప్పారు.అనంతరం ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, సినీ గేయరచయిత చంద్రబోస్, బాలలత, ఆకుల శ్రీజతోపాటు పలువురిని గవర్నర్ తమిళిసై సన్మానించారు. అంతకుముందు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లోని అమర జవాన్ల స్థూపం వద్ద నివాళులర్పించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు.

రాజ్‌భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన గవర్నర్ తమిళిసై

గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుమందు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అజనీ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బాసర సరస్వతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, జనవరి 26:నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. సకల జ్ఞానాలకు ఆదిదైవమైన సరస్వతీ దేవి అవతరించిన వసంతపంచమి సందర్భంగా దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ఆలయ పండితులు పూర్ణకుంభంతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందించి, ఆశీర్వచనం చేశారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. వసంత పంచమి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు.

బాసర దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని, భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. వసంత పంచమి రోజు చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. బాసర ఆలయ అభివృద్ధి కోసం రూ.50 కోట్లు కేటాయించామని వెల్లడించారు. భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమి సందర్భంగా తిరుమలలో వీఐపీ, అర్జిత, టైంస్లాట్ టోకెన్లు సేవలు రద్దు

తిరుపతి, జనవరి 26: సూర్య జయంతి సందర్భంగా ఈనెల 28న తిరుమలలో రథసప్తమిని ఘనంగా నిర్వహించనున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలు సేవలను రద్దు చేస్తున్నామని వెల్లడించారు. రథసప్తమి వేడుకలను ప్రతి ఒక్కరూ తమ విధులను మరింత అంకితభావంతో నిర్వహించాలని ఉద్యోగులకు, సిబ్బందికి ఆదేశించారు.

రథసప్తమి రోజున శ్రీ మలయప్పస్వామి సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. రథసప్తమి పురస్కరించుకుని 28న తిరుపతిలోని కౌంటర్లలో సర్వ దర్శనం టైంస్లాట్ టోకెన్లు రద్దుచేసామన్నారు. భక్తులు ఆ రోజున వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా స్వామివారిని దర్శనం చేసుకోవాలని తెలిపారు. వీఐపీ బ్రేక్, అర్జిత సేవలు, వృద్ధులు ,దివ్యాంగులు తదితర ప్రత్యేక దర్శనాలు కూడా రద్దు చేశామని పేర్కొన్నారు.

27, 28 తేదీల్లో వసతి గదుల ముందస్తు బుకింగ్ రద్దు చేశామని, వసతి కేటాయింపు కోసం ఈ రెండు రోజుల్లో సీఆర్వో జనరల్ కౌంటర్లు మాత్రమే పనిచేస్తాయని వివరించారు. రోజువారీ 3.5 లక్షల లడ్డూల తయారీతో పాటు 4 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్‌గా ఉంచుతారని తెలిపారు. తిరుమలలోని గ్యాలరీలు, వైకుంఠం క్యూ కాంప్లెక్సు- 1, 2, నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్లు, మినీ అన్నప్రసాదం కేంద్రాల్లో ఉదయం నుంచి సాయం త్రం వరకు వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ, కాఫీ, పాలు పంపిణీ చేస్తారని వెల్లడించారు.

సమయాన్ని పాటించకపోతే వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా దర్శనంశ్రీవారి దర్శనం కోసం కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టీటీడీబ టైమ్ స్లాట్ టిక్కెట్లు, టోకెన్లను జారీ చేస్తోందని తెలిపారు. ప్రతిరోజూ దాదాపు 3000 మంది భక్తులు స్లాట్ సమయాన్ని అనుసరించడం లేదని, నిర్దేశించిన సమయం కంటే చాలా ఆలస్యంగా వస్తున్నారని తెలిపారు. ఇకపై నిర్ణీత సమయానికి రాని భక్తులను టోకెన్ లేని భక్తులతో కలిపి వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా దర్శనానికి అనుమతిస్తారని ఈవో పేర్కొన్నారు.

భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఇవ్వాలి- మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 26:భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని, ఆహ్లాదకరమైన వాతావరణం ఇవ్వాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం పీవీ మార్గ్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన నర్సరీ మేళాను మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి తీసుకొచ్చిన మొక్కలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి మొక్కలను పరిశీలించారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించడం, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం అనే గొప్ప కార్యక్రమం చేపట్టి ప్రతి సంవత్సరం కోట్లాది మొక్కలను నాటుతున్న విషయాన్ని గుర్తుచేశారు. నేడు మనం మొక్కలను నాటడం వలన భవిష్యత్ తరాలకు మేలు చేసిన వారమవుతామని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే అనేక రకాల మొక్కలు ఒకే చోట లభించే విధంగా గ్రాండ్ నర్సరీ మేళాను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను మంత్రి అభినందించారు.

ట్రంప్ ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఖాతాల పునరుద్ధరణ.. రెండేండ్ల తర్వాత నిషేధం ఎత్తివేత

వాషింగ్టన్, జనవరి 26: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఉన్న నిషేధాన్ని ప్రముఖ సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఎత్తివేశాయి. 2021లో యూఎస్ క్యాపిటల్‌పై జరిగిన దాడి తర్వాత ఆయనను బ్యాన్ చేశాయి. అయితే రెండేండ్ల తర్వాత ఆయన అకౌంట్లను పునరుద్ధరిస్తున్నట్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృసంస్థ మెటా ప్రకటించింది. ప్రజలు ఇకపై తమ రాజకీయ నాయకులు ఏం చెబుతున్నారో వినవచ్చు. అది మంచైనా, చెడైనా అంటూ బ్లాగ్ స్పాట్ వేదికగా వెల్లడించింది. ప్రజలు బ్యాలట్ బ్యాక్స్ ద్వారా తమ చాయిస్‌ను తెలపొచ్చని పేర్కొన్నది.

2021లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఓటమి అనంతరం దేశంలో పెద్దఎత్తున హింసాకాండ చెలరేగింది. ఆయన మద్దతుదారులు యూఎస్ క్యాపిటల్ భవనంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టించారు. వారి రెచ్చగొట్టే విధంగా ట్రంప్? వ్యవహరించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో ట్రంప్ ఖాతాలను తొలగిస్తున్నట్టు ఫేస్‌బుక్, ఇన్‌స్టాతోపాటు ట్విట్టర్ ప్రకటించాయి. అయితే గత నవంబర్‌లోనే ట్రంప్.. ట్విట్టర్‌లోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

హరితహారానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు : ఆర్ఎం. డోబ్రియాల్

హైదరాబాద్, జనవరి 26: ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రికైన హరితహారం కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం. డోబ్రియాల్ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం వేళ ప్రతీ ఒక్కరూ సరిహద్దుల్లో వీర జవానుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. వారి స్ఫూర్తితో అభివృద్ధికి పునరంకితం కావాలని కోరారు.హరితహారం విజయవంతంలో అటవీ శాఖలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం ఉందని అన్నారు. అడవుల రక్షణ విషయంలో క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా గత యేడాది కాలంలో పనితీరులో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న అధికారులు, సిబ్బందికి ఆయన ప్రోత్సాహకాలను అందజేశారు.

రాష్ట్ర అభివృద్ధి కొందరికి కనపడకపోతే చేసేదేంలేదు: గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలను శాసనసభలో ఘనంగా నిర్వహించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండలి ఆవరణలో, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. శాసనసభ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పోచారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం అమలవుతున్నదని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఉన్నత బాధ్యతల్లో ఉన్నవాళ్లు తెలంగాణ అభివృద్ధిని గమనించకపోవడం బాధాకరమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించేవారు కేంద్రం ఏం చేసిందో కూడా చెప్పాల్సి ఉంటుందన్నారు. కేంద్రం ఏం చేసిందని అడిగితే.. జాతీయ రహదారుల గురించి మాత్రమే మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కొందరికి కనపడకపోతే చేసేదేం లేదన్నారు. వ్యవసాయ క్షేత్రాలను, కొత్త భవనాలను విమర్శించడం తగదన్నారు.

స్వాతంత్ర్యం, రాజ్యాంగం ఏ ఒక్కరి సొత్తు కాదని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశాన్ని పాలించే వ్యక్తులు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కులం, మతాలది కాదు.. ఒక గ్రంథం లాంటిదని చెప్పారు. రాజకీయ పార్టీలు విమర్శలకే పరిమితం కావొద్దని హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండాలని, వైకులు అందగానే ఆరోపణలు చేయొద్దని సూచించారు.

స్పీకర్ అయినా, ప్రధాని అయినా రాజ్యాంగం పరిధిలోనే పదవులు వచ్చాయని, కొంతమంది కళ్లలో సంతోషం కోసం పరిపాలన చేయొద్దని వెల్లడించారు. అది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే ఉందని, పేదలకు పెద్ద పీట వేయాలన్నారు. 74 ఏండ్ల తర్వాత కూడా పేదలు ఉన్నారని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతున్నదని స్పీకర్ పోచారం చెప్పారు.

రిపబ్లిక్ డే వేడుకల్లో ఆకట్టుకున్న సైనికుల విన్యాసాలు

న్యూఢిల్లీ, జనవరి 26 దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, విశిష్ఠ అతిథి ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసి, ప్రధాని మోదీ, అతిరథ మహారథులతోపాటు ఆహూతులను త్రివిధ దళాలు, బీఎస్ఎఫ్, వివిధ రెజిమెంట్లకు చెందిన సైనికులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శకటాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సైనికులు ప్రదర్శించిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డేర్ డెవిల్స్ బృందం మోటారు సైకిళ్లపై చేసిన సాహస ప్రదర్శనలు రోమాలు నిక్కబొ డిచేలా చేశాయి. ఇక బీఎస్ఎఫ్ ఒంటె లు పరేడ్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌పై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జనవరి 26:తెలంగాణ ప్రభుత్వం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ఈ మేరకు కవిత ట్వీట్ చేశారు. కరోనా లాంటి క్లిష్ట సమయంలో సెంట్రల్ విస్టా మీద కంటే , దేశ మౌలిక సదుపాయాల మీద దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది అని కవిత గుర్తు చేశారు. కేవలం కొందరి సంపద పెంపుపై మాత్రమే దృష్టి పెట్టకుండా, రైతులు, కూలీలు, నిరుద్యోగ యువతను పట్టించుకోవడం కోసమే మేము పోరాడుతున్నాము అని తెలిపారు. ఇలాంటి ప్రత్యేకమైన రోజున, సీఎం కేసీఆర్ ప్రశ్నిస్తున్న వాటినే మళ్లీ అడిగినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు అని కవిత తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ నవపథమున తనభక్తను
ప్రణతిమల నవాచ్ఛకుతుడిన వనితామణిగా
"సవితా బ్రంబేద్కరుని సన
ప్రవచించుకు సదమప్రజలప్రస్తుతశేషమన్"॥

(జనవరి 27 సవితా అంబేద్కర్ జననం..) -రాధశ్రీ సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

దేశ సమస్యల సాధనలో యువ భారతం

("భారత గణతంత్ర వేడుకలు-2023" శుభ వేళ సమస్యల స్వాగతం)

భరతమాత హృదయం అఖండం, అద్వీతీయం. పరాయి పాలనకు చరమగీతం పాడిన భారత పౌరులు స్వేచ్ఛాగీతాలు ఆలపిస్తూనే శుద్ధ సందర్భం. 26 జనవరి 1950 శుభ వేళ పరాయి శ్వేతజాతి పాలనకు స్వస్తి పలికి స్వతంత్ర భారతంలో తనదైన పటిష్ట భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో "సార్వభౌమ సోషలిస్ట్ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర భారతి"కి పూర్ణ స్వరాజ్యం సిద్ధించినట్లు అయ్యింది. 26 నవంబర్ 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్/ రాజ్యాంగ సభ ఆమోదించడం జరిగిందని మనకు తెలుసు. నేడు దేశం 74వ గణతంత్ర సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో దేశభక్తి భావనలను జాగృతం చేస్తున్నది. కరోనా మహమ్మారి కమ్మిన కారుమబ్బుల అకాలంలో కూడా గత రెండేళ్లుగా ఇండియా కొంత నిగ్రహాన్ని ప్రదర్శించి అభివృద్ధి దిశగా నడవడం సంతోషదాయకం. భారత భాగ్యాన్ని స్మరించుకుంటూ, మనల్ని వెంటాడుతున్న సమస్యలను గుర్తు చూసుకోవలసిన సందర్భమిది.

ఏడు దశాబ్దాలుగా సాధించిన ప్రగతి వెలుగులు:

గత 7 దశాబ్దాలకు పైగా స్వతంత్ర, గణతంత్ర భారతం అభివృద్ధి దిశగా అడుగులు వడివడిగా వేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. మరో వైపు దేశ నలుమూలల పలు ప్రధాన సమస్యల విషవలయాలు విస్తరిస్తూనే ఉన్నాయి. నేటి గణతంత్ర దినోత్సవ శుభసమయాన ప్రతి ఒక్కరు తాను ఎదుగుతూ దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకోవలసిన అగత్యం ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తులు, శాస్త్ర సాంకేతికాభివృద్ధి ఫలాలు, ప్రపంచంలోనే నైపుణ్య యువ దేశంగా నిలవడం, మహమ్మారులను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజారోగ్య ప్రగతి, విద్య వనరులు లాంటి పలు రంగాల్లో కొంత ప్రగతి సాధించామని అంగీకరించాల్సిందే. అంతరిక్ష పరిశోధనలు, డిజిటల్ యుగ పుణాదులు, అంతర్జాతీయ గుర్తింపులు, పునరుత్పాదక శక్తి వనరులు, పారిశ్రామిక ప్రగతి రథ గమనాలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విస్తరణలు, సర్వ శక్తివంతమైన త్రివిధ దళాలు, స్మార్ట్‌ఫోన్ సంచలనాలు, ఆర్థిక పటిష్టతలు, ఆటోమొబైల్ ఉరుకులు పరుగులు, వ్యవస్థీకృత సంస్కరణలు, కృత్రిమ మేధోయుగం వైపు పయనాలు లాంటి రంగాల్లో భారతం కొంత ప్రగతిని సాధించిందనటంలో అతిశయోక్తి కాదు.

గణతంత్ర భారతి మెడలో సమస్యల మాలలు:

నేటి గణతంత్ర సంతోష సమయంలో దేశాన్ని పలు సంక్లిష్ట సమస్యలు భారతాన్ని చుట్టుముడుతూ అభివృద్ధి నిరోధకాలుగా నిలుస్తునే ఉన్నాయి. దేశవ్యాప్తంగా అవినీతి మహమ్మారిలా విస్తరించడం, అధిక జనాభా విస్ఫోటనం, సురక్షిత నీరు ఇంకిపోవడం, వెర్రితలలు విసురుతున్న సామాజిక మాధ్యమాలు, రాక్షస రాజకీయాలు, నిరుద్యోగ దయ్యం, నిరక్షరాస్యత సంక్షోభం, కార్బన్ ఉద్గారాల చీకట్లు, పారిశుద్ధ్య కంపు, ప్రజారోగ్య తరుగు, పేదరిక సిండ్రోమ్, పలుచబడుతున్న సుపరిపాలన, రెచ్చిపోతున్న ప్రపంచీకరణ భూతం, భావ/పర్యావరణ కాలుష్య కోరలు విస్తరించడం, గాల్లో దీపాలైన మహిళా భద్రత, రెచ్చి పోతున్న అసమానతల భూతం, ఉత్తదవుతున్న ఉన్నత విద్య కలలు, మౌళిక వసతుల లోటు, రైతుల వెతలు, కూడు గూడు గుడ్డ కోసం హాహాకారాలు, శ్రమ దోపిడి శాపాలు, వలసల వెతలు లాంటి పలు తీవ్రమైన సమస్యలతో భరతమాత తీవ్ర అనారోగ్యం పాలవుతున్నది. దీనికి తోడుగా కులాల కుళ్లు, మతాల మంటలు, ప్రాంతీయ గోడలు, ఉగ్రవాదుల ఉన్మాదాలు, భాషాదురభిమానాలు, మత్తులో తూగుతున్న యువత, వరకట్న పిశాచాలు, స్వార్థ పరంపరల ఊడలు, బడుగుల బహు వేదనలు, అనైతిక రాజకీయాలు, అత్యాచార హత్యల విష శృంఖలాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, లింగ భేదభావాలు, బక్కచిక్కిన బాలలు, స్థూలకాయ సుందరులు, విలువల పతనాలు లాంటి గంభీరమైన సంక్లిష్ట సామాజిక సమస్యలతో సతమతం అవుతున్నది.

రాజ్యాంగ అమలు ఉత్సవం:

రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన కమిటీకి డా: బి ఆర్ అంబేడ్కర్ అధ్యక్షత వహించగా సభ్యులుగా డా: రాజేంద్ర ప్రసాద్, కె యం మున్షీ, మహమ్మద్ షాదుల్లా, మాధవరావు, గోపాల స్వామి అయ్యంగార్ లాంటి దిగ్గజాలు రాజ్యాంగ రచనలో భాగస్వాములైనారు. స్వాతంత్ర్య పోరాటంలో జీవితాలను అర్పించిన మహా దేశభక్తులను స్మరించుకుంటూ, నేటి సమస్యలను ఆకలింపు చేసుకుంటూ, విశ్వ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావడానికి సిద్ధపడదాం. మనం ఎదుగుతూనే సమాజ ఎదుగుదలకు సహకరిద్దాం. నవ్వుతూ నవ్వులను పంచుదాం.

నవ యువత నైపుణ్య శక్తి కావాలి. శిలాజ ఇంధనాలకు స్వస్తి పలికి సాంప్రదాయేతర ఇంధనాలను వినియోగించాలి. శాంతి స్థాపనలో పౌరులు భాగస్వాములు కావాలి. అసమానతల తొలగింపులో ముందడుగు వేయాలి. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి. కులమత సామరస్యాన్ని పెంచి పోషించాలి. నైతికతను నమ్మి నడవాలి. అమ్మాయిలో అమ్మను దర్శించాలి. వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. అక్షరాస్యతను పరిపూర్ణం చేయాలి. అంతర్జాల వలలో చిక్కకుండా తెలివిగా వినియోగించుకోవాలి. 74వ గణతంత్ర దినోత్సవ శుభవేళ పౌరసమాజం సత్కార్యాల సాధనకు సత్వరమే ప్రతిజ్ఞ చేయాలి.

జై భారత్ ; జై హింద్ ; జై జవాన్ ; జై కిసాన్ ; జై విద్వాన్.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం విజేతలకు ప్రధాని ప్రశంసలు

న్యూఢిల్లీ, జనవరి 26:ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం విజేతలను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు. "ఆవిష్కరణ, సామాజిక సేవ, పాండిత్యం, క్రీడలు, కళలు, సంస్కృతి, సాహసం" సంబంధిత విభాగాల్లో విశిష్ట విజయాలు సాధించిన బాలలకు కేంద్ర ప్రభుత్వం "ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్" ((పీఎంఆర్‌బీపీ) ప్రదానం చేస్తుంది. ఈ మేరకు 'పీ ఎంఆర్‌బీపీ-2023'కుగాను బాలశక్తి పురస్కార్‌లోని వివిధ కేటగిరీల కింద దేశంలోని 11 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 11 మంది బాలలు ఎంపికయ్యారు. వీరిలో ఆరుగురు బాలురు కాగా, ఐదుగురు బాలికలున్నారు.

"ఆదిత్య సురేష్ చూపిన మొక్కవోని మనోస్థైర్యం చూసి నేనెంతో గర్విస్తున్నాను. శల్య రుగ్మతతో బాధపడుతున్న అతడు ఎంతమాత్రం కుంగిపోలేదు. తనకిష్టమైన సంగీత రంగాన్ని ఎంచుకుని ఇప్పుడు ప్రతిభావంతుడైన గాయకుడుగా ఎదిగాడు. ఇప్పటికే 500కుపైగా సంగీత ప్రదర్శనలు కూడా ఇచ్చి తానేమిటో నిరూపించుకున్నాడు."

"ఎం.గౌరవిరెడ్డి అద్భుత నర్తకి. భారతీయ సంస్కృతికి ఎంతో గౌరవమిచ్చే ఆమె వివిధ కార్యక్రమాలలో నాట్య ప్రదర్శనలిస్తూ రాణిస్తోంది. ఆమెకు 'ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం లభించడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది."

"నా చిన్నారి మిత్రుడు సంభవ్ మిశ్రా ఎంతో సృజనాత్మకతగల యువకుడు. అనేక వ్యాసాలు అతని ప్రతిభాపాటవాలను చాటుతాయి. ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌లను కూడా అందుకున్నాడు. అతనికి ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం లభించడంపై అభినందనలు తెలియజేస్తున్నాను."

"ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం అందుకున్న శ్రేయా భట్టాచార్జీ తబలా కళాకారిణి. సుదీర్ఘ సమయంపాటు తబలా వాయించిన రికార్డు కూడా ఆమె సొంతం. ప్రదర్శనాత్మక కళా వేదిక సాంస్కృతిక ఒలింపియాడ్‌లోనూ ఆమెకు సముచిత సత్కారం దక్కింది. ఆమెతో చాలా సంభాషణ నన్ను ఉల్లాసపరచింది."

"నదిలో మునిగిపోతున్న ఓ మహిళను రక్షించడంలో రామచంద్ర బహిర్ తెగువను చూసి నేను గర్వపడుతున్నాను. ఆ క్షణంలో నిర్భయంగా నీటిలో దూకి, ఎంతో సాహసంతో ఆమెను కాపాడగలిగాడు. ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం అందుకోవడంపై అతనికి నా అభినందనలు. భవిష్యత్తులో అతను ఏ రంగంలోకి వెళ్లినా విజయం సాధించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను."

"విశేష ప్రతిభావంతుడైన ఆదిత్య ప్రతాప్ సింగ్ చౌహాన్ ఆవిష్కరణ రంగంలో సాధించిన విజయానికి ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం లభించింది. పరిశుభ్రమైన తాగునీటికి భరోసా ఇస్తూ తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికత రూపకల్పనకు అతడు శ్రమిస్తున్నాడు."

"యువతరంలో ఆవిష్కరణాత్మకత ఆనందదాయకం! రిషి శివ ప్రసన్న అనువర్తనాల రూపకల్పనపై ఆసక్తి చూపుతున్నాడు. శాస్త్ర విజ్ఞానంపైనా అదేస్థాయిలో మక్కువ చూపడమేగాక యువతలో విజ్ఞాన వ్యాప్తికి కృషి చేస్తున్నాడు. ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం పొందిన ఇలాంటి విజేతను కలుసుకోవడం సంతోషంగా ఉంది."

"అనౌష్క జాలీ వంటి యువతరం ఎనలేని సహనుభూతి, ఆవిష్కరణకు ప్రతీకగా నిలుస్తున్నారు. హానిచేసా మంటూ వచ్చే బెదిరింపులను ఎదుర్కొనడంపై అవగాహన కల్పించ దానికి ఆమె ఒక అనువర్తనంతోపాటు ఇతర ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌లపై శ్రద్ధతో కృషి చేస్తోంది. ఈ కృషికిగాను ఆమె ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం అందుకోవడం సంతోషం కలిగిస్తోంది."

"హనయా నిసార్ ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం అందుకోవడం ప్రశంసనీయం. విభిన్న క్రీడలకు ప్రాచుర్యం కల్పించడంతోపాటు శరీర దృఢత్వానికి మేమెంతో ప్రాధాన్యం ఇస్తున్నాం. దీనికి అనుగుణంగా వివిధ యుద్ధ విద్య పోటీలలో ఆమె భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి గణనీయ విజయాలు, అవార్డులు సాధించడం నన్ను గర్వపడేలా చేస్తున్నాయి."

"శౌర్యజిత్ రంజిత్‌కుమార్ ఖైరే 2022 జాతీయ క్రీడల్లో సాధించిన విజయాలు అతనికెన్నో ప్రశంసలు తెచ్చిపెట్టాయి. మల్లకంభంపై నైపుణ్యం విషయానికొస్తే మూర్తీభవించిన ప్రతిభకు అతడు ప్రతీక. ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారం అందుకోవడంపై అతన్ని అభినందిస్తున్నాను. భవిష్యత్తులో అతడు మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను."

"ఇదిగో... ఈమె విశిష్ట చదరంగ క్రీడాకారిణి కుమారి కోలగట్ల అలన మీనాక్షి. ఇప్పుడామె ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కార గ్రహీత. చదరంగంలో ఆమె సాధించిన విజయాలు ఆమెను అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ క్రీడాకారిణిగా నిలిపాయి. ఆమె భవిష్యత్ విజయాలు ఈ రంగంలో ఎదుగుతున్న క్రీడాకారులకు కచ్చితంగా స్ఫూర్తినిస్తాయి."

జల్ జీవన్ మిషన్ కింద కొళాయి కనెక్షన్లు 11 కోట్లకు చేరడంపై ప్రధాని ప్రశంసలు

న్యూఢిల్లీ, జనవరి 26:జల్ జీవన్ మిషన్ కింద కొళాయి కనెక్షన్లు 11 కోట్లకు చేరడంపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిపొందిన వారందరినీ శ్రీ మోదీ అభినందించారు. అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నవారికీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ ట్వీట్‌కు ప్రతిస్పందనగా ఇచ్చిన సందేశంలో:"ఇంటింటికీ నీరు' కింద భారత ప్రజలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వడంలో ఇది అద్వితీయ విజయం. ఈ కార్యక్రమంద్వారా ప్రయోజనం పొందిన ప్రతి ఒక్కరికీ, అదే సమయంలో దీన్ని విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నవారందరికీ నా అభినందనలు" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో సాంకేతికతను ప్రవేశపెట్టడానికి ఓటర్ల విశ్వాసం, అన్ని వర్గాల నమ్మకం అవసరం: ఈసీ శ్రీ అనుప్ చంద్ర పాండే

న్యూఢిల్లీ, జనవరి 26:'టెక్నాలజీ వినియోగం' 'ఎన్నికల సమగ్రత' అనే అంశంపై భారత ఎన్నికల సంఘం నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఈ రోజు ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎన్నికల కమిషనర్ శ్రీ అనుప్ చంద్ర పాండే అధ్యక్షత వహించారు. ప్రజాస్వామ్య వేదిక . . వార్షిక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 'ఎన్నికల సమగ్రత'పై భారత ఎన్నికల సంఘం సదస్సు నిర్వహించింది. కార్యక్రమం కింద నిర్వహించిన రెండో సదస్సుకు భారతదేశం ఆతిథ్యం ఇచ్చింది.

సదస్సు ముగింపు కార్యక్రమంలో ప్రసంగించిన ఎన్నికల కమిషనర్ శ్రీ అనుప్ చంద్ర పాండే ఎన్నికల ప్రక్రియలో సాంకేతిక అంశాలను ప్రవేశపెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. "సాంకేతికత వినియోగంతో సంక్లిష్టమైన ఎన్నికల నిర్వహణ ప్రక్రియలను సులభంగా, సులువుగా నిర్వహించవచ్చు. సాంకేతికత అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఎన్నికల నిర్వహణలో పనిభారాన్ని తగ్గిస్తుంది. నేడు అనేక దేశాల్లో ఎన్నికల నిర్వహణ సంస్థలు (ఈఎంబి) సాంకేతిక అంశాలు పొరపాట్లు, లోపాలు లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి సాధనంగా ఉపయోగపడతాయని గుర్తించాయి. అయితే, మొత్తం సమస్య పరిష్కారానికి సాంకేతిక ఒక సాధనంగా ఉపయోగపడదు" అని శ్రీ అనుప్ చంద్ర పాండే అన్నారు.

ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు నూతన సాంకేతికత ఉపయోగపడుతుందని శ్రీ పాండే స్పష్టం చేశారు. అయితే సైబర్ దాడులు, సమాచార ప్రభావ కార్యకలాపాలు ఎన్నికల నిర్వహణ సౌకర్యాలపై ప్రభావం చూపుతూ సమగ్ర ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నాయని అన్నారు. సాంకేతికతను ఎక్కువగా వినియోగించి ప్రజలు పెద్ద సంఖ్యలో సులువుగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా చూసేందుకు ఎన్నికల నిర్వహణ సంస్థలు (ఈఎంబిలు) చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. దీనివల్ల ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీసి ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అరికట్టవచ్చునని శ్రీ అనుప్ చంద్ర పాండే అన్నారు.

ఎన్నికల ప్రక్రియలో సాంకేతికత వినియోగానికి ఓటర్ల విశ్వాసం అన్ని వర్గాల నమ్మకం అవసరమని శ్రీ పాండే అన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడానికి జ్ఞానం, అనుభవం మరియు సాంకేతిక బదిలీ ద్వారా అన్ని దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థలు కలిసి పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా సవాళ్లను నిర్మాణాత్మక పద్ధతిలో క్రమం తప్పకుండా పరిష్కరించడానికి వీలవుతుందని శ్రీ పాండే అన్నారు.

రెండు రోజుల సదస్సులో అనేక అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. 'ఎన్నికల నిర్వహణ కోసం సాంకేతికత' అనే అంశంపై నిన్న జరిగిన మొదటి సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు ఎన్నికల నిర్వహణకు సాంకేతికతను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఎదురయ్యే సవాళ్లను ప్రస్తావించారు. సాంకేతికతను ఉపయోగించడంలో వనరుల కొరత ప్రధాన సమస్యగా ఉందని అన్నారు. సామాజిక మాధ్యమాల అంశం కూడా చర్చకు వచ్చింది. సామాజిక మాధ్యమాల వల్ల లాభాలు,నష్టాలు ఉంటాయని పేర్కొన్నారు.

తప్పుడు సమాచారం, నకిలీ అంశాలు విశ్వసనీయ వనరుల ధృవీకరణ అంశాలను అర్మేనియా, ఆస్ట్రేలియా, క్రొయేషియా, జార్జియా దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థలు ప్రస్తావించాయి.

'ఇంక్లూజివ్ ఎలక్షన్స్ ఫర్ టెక్నాలజీ సొల్యూషన్స్' అనే అంశంపై నిన్న జరిగిన రెండవ సదస్సులో అంగోలా, ఫిలిప్పీన్స్ దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థలు, అంతర్జాతీయ సంస్థ ఐడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పక్షపాతం లేకుండా ఎన్నికలు నిర్వహించేందుకు సమగ్ర పద్ధతిలో సాంకేతికతను వినియోగించుకుని ఎన్నికల నిర్వహణ సంస్థలు కృషి చేయాలని ప్రతినిధులు పేర్కొన్నారు.

ప్రజలు పెద్ద సంఖ్యలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే చూసేందుకు మైనారిటీ, స్వదేశీ భాషలలో సాంకేతిక అంశాలకు సంబంధించిన సమాచార మార్గదర్శకాలను అందుబాటులో ఉంచవలసిన అవసరాన్ని కూడా ప్రతినిధులు పేర్కొన్నారు.

'నిర్వహణ పరికరంగా సాంకేతికత- డిజిటల్ యుగంలో ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై ఈరోజు జరిగిన మూడో సదస్సుకు జార్జియా ఆఎ చైర్‌పర్సన్, సీఈసీ, పరాగ్వే ట్రిబ్యునల్ సుపీరియర్ డి జస్టిసియా ఎలక్టోరల్ ఉపాధ్యక్షుడు/ మంత్రి సహ అధ్యక్షత వహించారు. సదస్సులో ఇండోనేషియా, ఐఎఫ్ఎఫ్ఎస్ ప్రదర్శనలు ఏర్పాటు చేశాయి. ఐఎఫ్ఎఫ్ఎస్ ప్రతినిధి మాట్ బెయిలీ ఎన్నికలకు సంబంధించిన హైబ్రిడ్ తప్పుడు సమాచారం/ నిఘా/సైబర్ సెక్యూరిటీ బెదిరింపులు, సమీప భవిష్యత్తులో వీటి వల్ల ఎదురయ్యే సవాళ్లు, వీటిని ఎదుర్కోవడానికి ఎన్నికల సంస్థలు తీసుకోవాల్సిన చర్యలను ప్రస్తావించారు. ఇండోనేషియా కేపీయూ కమిషనర్ బెట్టి ఎప్రిలాన్ ఇద్రూస్ రాబోయే 2024 ఎన్నికల కోసం తమ దేశంలో అభివృద్ధి చేస్తున్న డిజిటల్ వ్యవస్థ, ఎన్నికల డిజిటలైజేషన్ కార్యాచరణ ప్రణాళిక వివరాలు వివరించారు.

అంగోలా, అర్మేనియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, చిలీ, క్రొయేషియా, ఫీజి, జార్జియా, ఇండోనేషియా, కిరిబాటి, మారిషస్, నేపాల్, పరాగ్వే, పెరూ, ఫిలిప్పీన్స్ , సురినామ్‌లతో సహా 16 దేశాలు/ ఎన్నికల సంస్థలు, ఐఎఫ్ఎఫ్ఎస్, ఐడియా లాంటి అంతర్జాతీయ సంస్థలకు చెందిన 40 మందికి పైగా ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు.న్యూఢిల్లీలో ఉన్న ఎనిమిది విదేశీ మిషన్‌ల నుండి ప్రతినిధులు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

'సమిష్టి ఎన్నికలు, ఎన్నికల సమగ్రత'పై 3వ కాన్ఫరెన్స్ 2023 మార్చి నెలలో జరుగుతుంది. 29-30 తేదీల్లో జరగనున్న ప్రజాస్వామ్య రెండవ శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ సదస్సును నిర్వహిస్తారు. కోస్టారికా, కొరియా, నెదర్లాండ్స్, జాంబియా, అమెరికా ప్రభుత్వాలు సదస్సుకు సహకరిస్తాయి.

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ వేడుకల్లో ప్రసంగించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్

న్యూఢిల్లీ, జనవరి 26:మధ్యప్రదేశ్ భోపాల్ నగరంలో 'ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్' ముగిసింది. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రతి రంగంలో సైన్స్ అండ్ టెక్నాలజీ వాడకం పెరిగిందన్నారు. ఈ రంగం కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటిన్నారు. విజ్ఞాన్ భారతి, రాష్ట్ర ప్రభు,త్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి ఈ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, శాస్త్రవేత్తలు, అంకుర సంస్థలకు సమర్థవంతమైన వేదికను అందించిందని కేంద్ర మంత్రి శ్రీ తోమర్ అన్నారు. ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువతను ఆహ్వానించారు. మన దేశం యువ దేశమని అన్నారు. యువశక్తి మన దేశానికి అతిపెద్ద బలం అని వివరించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావించినట్లుగా, మన దేశం అమృతకాలం గుండా ప్రయాణిస్తోందన్నారు. యువ జనాభా బలంతో దేశం అతిపెద్ద అంచనాలు, లక్ష్యాలను నెరవేర్చగల సమయం ఇదని అన్నారు. ఇందుకోసం భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్సహిస్తోంది. తమ ప్రభుత్వంలోకి వచ్చినప్పుడు, సైన్స్ ఉ టెక్నాలజీకి దాదాపు రూ. 2,000 కోట్ల బడ్జెట్ ఉందని, దానిని ప్రధాన మంత్రి శ్రీ మోదీ రూ. 6,000 కోట్లకు పెంచారని శ్రీ తోమర్ అన్నారు. మాజీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్-జై కిసాన్ నినాదాన్ని ఇచ్చారని, ఆ తర్వాత ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఈ నినాదానికి సైన్స్‌ను చేర్చి జై జవాన్- జై కిసాన్-జై విజ్ఞాన్ అనే నినాదాన్ని ఇచ్చారని అన్నారు. దీనిని బట్టి ప్రభుత్వ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇప్పుడు ప్రధాన మంత్రి శ్రీ మోదీ ఈ నినాదానికి అనుసంధన్ అనే అంశాన్ని చేర్చారని అన్నారు. ఇప్పుడు అది జై జవాన్-జై కిసాన్-జై విజ్ఞాన్ మరియు జై అనుసంధాన్‌గా మారిందని వివరించారు. సైన్స్ మన జీవితాలపై గొప్ప ప్రభావాన్ని చూపుతుందని శ్రీ తోమర్ అన్నారు. నేడు దాని ప్రయోజనాన్ని మన దేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా అనుభూతి చెందుతోందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఒక స్థానాన్ని సాధించగల సామర్థ్యం భారతదేశానికి కూడా ఉంది, కానీ అక్కడికి చేరుకుని ముందుకు సాగాలంటే, మనం చిన్న విషయానికి కూడా శాస్త్రీయ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. అప్పుడే ప్రపంచ పోటీలో ముందుకు వెళ్లగలుగుతామన్నారు.

నేడు ఏ రంగం సైన్స్ అండ్ టెక్నాలజీని స్పృశించకుండా లేదని అన్నారు. వ్యవసాయ రంగంలోనూ సాంకేతికత వల్ల సాగు పనులు సులువైందని తెలిపారు. నష్టాలు తగ్గముఖం పట్టడంతో పాటు సమయం ఆదా అవుతోంది. డ్రోన్ టెక్నాలజీని రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారన్నారు. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ద్వారా రైతులకు భారీ ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలు జరుగుతున్న తీరును బట్టి రానున్న రోజుల్లో టెక్నాలజీని ఉపయోగించుకుని భారత్ తన ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచుకుంటోందని అన్నారు. దేశ అవసరాలను తీర్చడంతో పాటు, ప్రపంచం పట్ల మన బాధ్యతలను నిర్వర్తించడంలో కూడా విజయం సాధిస్తామన్నారు. మధ్యప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి శ్రీ ఓంప్రకాష్ సక్లేచా కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, అంతరిక్ష శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. సోమనాథ్, విజ్ఞాన్ భారతి జనరల్ సెక్రటరీ శ్రీ సుధీర్ భదౌరియా, మధ్యప్రదేశ్ సెక్రటరీ శ్రీ ఇకుంజ్ శ్రీవాస్తవ, డాక్టర్ సుధాంషు వృత్తి మరియు డాక్టర్ అనిల్ కొఠారి ప్రముఖులు హాజరయ్యారు.

భారత నౌకాదళానికి కీలక విన్యాసాలైన 'థియేటర్ లెవల్ ఆపరేషనల్ రెడీనెస్ ఎక్సర్‌సైజ్' (ట్రోపెక్స్-23) ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 26:భారత నౌకాదళానికి చెందిన ప్రధాన సముద్రతల యుద్ధ విన్యాసాలు ట్రోపెక్స్ 2023 ఎడిషన్ ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో జరుగుతోంది.

ఈ విన్యాసాలను ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. భారత నౌకాదళ విభాగాలు మాత్రమే కాకుండా భారత సైన్యం, భారత వైమానిక దళం, తీర రక్షక దళం కూడా ఇందులో పాల్గొంటాయి.

జనవరి 23 - మార్చి 23 తేదీల మధ్య మూడు నెలల పాటు ట్రోపెక్స్ నిర్వహిస్తారు. ఈ విన్యాసాల్లో భాగంగా, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, విమానాలు సహా భారత నౌకాదళానికి చెందిన అన్ని ఉపరితల పోరాట ఆస్తులను మోహరించారు.

ఇతర విభాగాలతో రవాణా, సమాచార సహకారం విషయంలో నౌకాదళ సంసిద్ధతను ఈ విన్యాసాలు ధృవీకరిస్తాయి, మెరుగుపరుస్తాయి. నౌకాశ్రయంలో, సముద్రంలో వివిధ దశల్లో యుద్ధ విన్యాసాలను నిర్వహిస్తారు. ఆయుధ కాల్పులు సహా వివిధ పోరాట అంశాలను ప్రదర్శిస్తారు.

సంవత్సరాలు మారే కొద్దీ ఈ విన్యాసాల పరిధి, సంక్లిష్టత పెరుగుతూ వచ్చింది. వివిధ విపత్కర పరిస్థితులు ఒకేసారి చుట్టుముట్టినా తొణకుండా ఎదిరించగల నౌకాదళ పోరాట సంసిద్ధతను పరీక్షించే అవకాశాన్ని అందిస్తుంది. భారత సైన్యం, భారత వైమానిక దళం, తీర రక్షణ దళంతో పరస్పర సహకారాన్ని సులభతరం చేస్తుంది. దీంతోపాటు, సంక్లిష్ట వాతావరణంలో ఉమ్మడి కార్యకలాపాలు చేపట్టే సత్తాను మరింత బలోపేతం చేస్తుంది.

ముగిసిన త్రివిధ దళాల ఉభయచర విన్యాసం ఎఎంపిహెచ్ఇఎక్స్-2023

న్యూఢిల్లీ, జనవరి 26:ద్వైవార్షిక ఆంఫీబియస్ ఎక్సర్‌సైజ్ (ఉభయచర విన్యాసం) ఎఎంపిహెచ్ఇఎక్స్ 2023ను 17 జనవరి 23 నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో నిర్వహించారు. త్రిదళాలకు చెందిన అందరికీ అంతర్ కార్యాచరణ, సమన్వయ

న్యూఢిల్లీలో అపెక్స్ కమిటీ సమావేశంలో ఏరో ఇండియా 2023 సన్నాహాలను సమీక్షించిన రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, జనవరి 26: జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ రాబోయే ఏరో ఇండియా సన్నాహాలను సమీక్షించారు. ఆసియాలోనే అతిపెద్ద ఏరో షో యొక్క 14వ ఎడిషన్ ఏర్పాట్ల గురించి రక్షణమంత్రికి సవివరంగా వివరించారు. కర్ణాటకలోని బెంగళూరులో ఫిబ్రవరి 13-17, 2023 మధ్య ఏరో షో జరగనుంది. పాల్గొనేవారికి అన్ని ఏర్పాట్లను నిర్ధారించాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ లబ్ధిదారులను కోరారు.

ఏరో ఇండియా 2023 అనేది కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాదు, రక్షణ అంతరిక్ష రంగంలో పెరుగుతున్న పరాక్రమం మరియు బలమైన స్వావలంబన కలిగిన 'నవభారత్' యొక్క ప్రగతిని ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు.

' వంద కోట్ల అవకాశాలకు రాజమార్గం' అనే థీమ్‌పై ఐదు రోజుల ఈవెంట్, యెలహంకలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో మొత్తం 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్వహించబడనున్న అతిపెద్ద ఏరో షో. ఈ రోజు వరకు, ఈవెంట్ కోసం 731 ఎగ్జిబిటర్లు నమోదు చేసుకున్నారు. రక్షణ మంత్రుల సమ్మేళనం, 'రక్షణలో మెరుగైన పరస్పర నిమగ్నత ద్వారా భాగస్వామ్య శ్రేయస్సు (స్పీడ్)' అనే థీమ్‌తో మరియు నీ ఈ ఓ రౌండ్‌టేబుల్ వంటివి మార్క్యూ ఈవెంట్‌లలో ఉన్నాయి. మంథన్ స్టార్ట్-అప్ ఈవెంట్ మంథన వేదుక, అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడంతో పాటు అద్భుతమైన ఎయిర్ షో వంటివి కూడా మొత్తం ఐదు రోజులలో జరిగే ఈవెంట్‌లో భాగంగా ఉంటాయి. ఇటువంటి ఈవెంట్‌లను నిర్వహించే లక్ష్యంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మార్పును ఇది ప్రదర్శిస్తుంది, ఇందులో డెఫ్ ఎక్స్పో కూడా ఉంటుంది. కేవలం ఆయుధాలు/పరికరాల దిగుమతే కాకుండా రక్షణ ఎగుమతులను పెంచడం మరియు బ,ాగ స్వావలంబనం పెంపొందించడంపై దృష్టి సారించి ఈవెంట్‌లు పునర్నిర్మించబడ్డాయి.

భారత రక్షణ పరిశ్రమ పరివర్తన దశ గుండా వెళుతోందని, ప్రైవేట్ రంగం చురుకుగా పాల్గొనడం ఆ మార్పుకు అతిపెద్ద ఉత్ప్రేరకం అని రక్షణ మంత్రి నొక్కిచెప్పారు. "ప్రయివేటు రంగం మాత్రమే కాదు, ఆర్ అండ్ డి సంస్థలు మరియు విద్యాసంస్థలు కూడా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాయి. డిఫెన్స్ ఏరోస్పేస్ రంగాన్ని సంయుక్తంగా బలోపేతం చేయడానికి మరియు జాతి నిర్మాణానికి సహకరించడానికి లబ్ధిదారులందరికీ వేదికను అందించడానికి ఏరో ఇండియా ఒక మాధ్యమం, "అన్నారాయన.

ఏరో ఇండియా వ్యాపార కార్యక్రమం అయినప్పటికీ, ఇతర దేశాలతో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడం కూడా దీని లక్ష్యం అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. ఈ ఈవెంట్‌లు నిర్వహించబడుతున్న రాష్ట్రాల వ్యాపార పర్యావరణ వ్యవస్థ గురించి అలాగే అందుబాటులో ఉన్న అవకాశాలకు సంబంధించిన ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

ఏరోఇండియా యొక్క అనేక సంచికలను విజయవంతంగా నిర్వహించినందుకు బెంగళూరును రక్షణ మంత్రి ప్రశంసించారు, ఈ కార్యక్రమం కర్ణాటకను ఏవియేషన్ మరియు ఏరోస్పేస్ పరిశ్రమకు కేంద్రంగా మారుస్తోందని పేర్కొంది. దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాల్లో కర్ణాటక అగ్రగామిగా ఉందని ఆయన వివరించారు. "రాష్ట్రం నైపుణ్యం కలిగిన మానవశక్తి మరియు బలమైన రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థకు ప్రసిద్ధి చెందింది. దేశీయ, బహుళజాతి రక్షణ మరియు విమానయాన కంపెనీలకు తయారీ మరియు ఆర్ అండ్ డి కార్యకలాపాలకు ఇది ప్రాధాన్యత కలిగిన కేంద్రం, ''అని ఆయన చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎం ఒ డీ మరియు కర్ణాటక ప్రభుత్వ అధికారుల మధ్య అద్భుతమైన సమన్వయాన్ని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గుర్తించారు.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మై మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో చేరారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీ ఆర్ చౌదరి, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే, రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే మరియు రక్షణ మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారులు భౌతికంగా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఐఐటీ మద్రాస్ అభివృద్ధి చేసిన మేడ్ ఇన్ ఇండియా మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ 'భరోస్'నివిజయవంతంగా పరీక్షించిన కేంద్ర మంత్రులు

న్యూఢిల్లీ, జనవరి 26:కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి ఉ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, రైల్వే, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ తో కలిసి ఈరోజు ఐఐటీ మద్రాస్ అభివృద్ధి చేసిన మేడ్ ఇన్ ఇండియా మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్'భరోస్'('ఇష్టజీతీూూ') ని విజయవంతంగా పరీక్షించారు. బలమైన, స్వదేశీ, ఆధారపడదగిన ఉ స్వావలంబన కలిగిన డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రధాన లబ్ధిదారులుగా దేశంలోని పేద ప్రజలు ఉంటారని శ్రీ ప్రధాన్ అన్నారు. మొత్తం ప్రభుత్వ విధానంతో పాలసీ ఎనేబుల్‌లను ప్రోత్సహించడం అనేది ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ దార్శనికత యొక్క అనువర్తిత ప్రయోగం అని అన్నారు. డేటా గోప్యత దిశగా 'భరోస్'('ఇష్టజీతీూూ') విజయవంతమైన అడుగు అని ఆయన తెలిపారు. భారత దేశంలో బలమైన, స్వదేశీ ఉ స్వావలంబన కలిగిన డిజిటల్ మౌలిక సదుపాయాలపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ దృష్టిని నెరవేర్చే దిశగా 'భరోస్' - మేడ్ ఇన్ ఇండియా మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ యొక్క విజయవంతమైన పరీక్ష ఒక ముఖ్యమైన చొరవ అని శ్రీ ప్రధాన్ అన్నారు.

మహాబాహు బ్రహ్మపుత్రపై తక్కువ కార్బన్ క్రూయిజ్‌ను ప్రారంభించిన కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 26:ఫిబ్రవరి 6 నుండి 8 వరకూ బెంగళూరులో జరగనున్న ఇండియా ఎనర్జీ వీక్ 2023 (ఐఈడబ్ల్యూ 2023)కి ముందు కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు, గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ ఎస్. పూరి మిథనాల్ బ్లెండెడ్ డీజిల్ (ఎండి15)తో నడిచే ఇన్‌ల్యాండ్ వాటర్ వెసెల్ డెమో-రన్‌ను ఈరోజు లాంఛనప్రాయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు, కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తేలి కూడా పాల్గొన్నారు.

మిథనాల్ బ్లెండెడ్ డీజిల్ (ఎండి15)తో నడిచే ఇన్‌ల్యాండ్ వాటర్ వెసెల్ డెమో-రన్ ప్రారంభోత్సవంలో కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ మంత్రి శ్రీ హర్దీప్ ఎస్. పూరి మరియు కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తేలి.

'ఎస్‌బి గంగాధర్' అనే 50 సీట్ల మోటారు లాంచ్ మెరైన్ నౌకలో బోట్ రైడ్ జరిగింది. సముద్ర నౌకలో రెండు రస్టన్ మేక్ డీజిల్ ఇంజన్లు (ఒక్కో ఇంజన్ 105 హెచ్‌పి) అమర్చబడి ఉంటాయి. బోట్ ఎండి-15 (15% మిథనాల్ బ్లెండెడ్ హెచ్‌ఎస్‌డి)పై నడుస్తుంది.

మిథనాల్ అనేది అధిక బూడిద బొగ్గు, వ్యవసాయ అవశేషాలు, థర్మల్ పవర్ ప్లాంట్ల నుండి సిఓ2 మరియు సహజ వాయువు నుండి ఉత్పత్తి చేయబడిన తక్కువ కార్బన్ హైడ్రోజన్ క్యారియర్ ఇంధనం. కాప్21కి భారతదేశం యొక్క నిబద్ధతను నెరవేర్చడానికి ఇది ఉత్తమ మార్గం.

పెట్రోల్ మరియు డీజిల్ కంటే శక్తి విషయంలో కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ, రవాణా రంగంలో (రోడ్డు, రైలు మరియు సముద్ర), ఇంధన రంగం (డిజీ సెట్లు, బాయిలర్లు, ప్రాసెస్ హీటింగ్ మాడ్యూల్స్, ట్రాక్టర్లు మరియు వాణిజ్య వాహనాలతో కూడినవి) మరియు రిటైల్‌లో ఈ రెండు ఇంధనాలను మిథనాల్ భర్తీ చేయగలదు. అలాగే వంట (ఎల్‌పిజీ లిపాక్షికంగారి, కిరోసిన్ మరియు చెక్క బొగ్గును కూడా భర్తీ చేయగలదు.

ఈరోజు మీడియాతో జరిగిన ఇంటరాక్షన్‌లో మంత్రి మాట్లాడుతూ, "అస్సామ్‌లో అస్సాం పెట్రోకెమికల్ లిమిటెడ్ (ఏపిఎల్), నామ్‌రూప్ ప్రస్తుతం 100 టిపిడీ మిథనాల్‌ను ఉత్పత్తి చేస్తుంది మరియు 500 టిపిడీ మిథనాల్ ఉత్పత్తి కోసం ఒక కొత్త ప్రాజెక్ట్‌ను అమలు చేస్తోంది." "భెల్ (హైదరాబాద్ మరియు తిరుచ్చి), థర్మాక్స్ మరియు ఐఐటి ఢిల్లీ అభివృద్ధి చేస్తున్న స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దేశంలో కోల్-టు-మిథనాల్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసే పని పురోగతిలో ఉంది" అని అన్నారు.

నీతి ఆయోగ్ 'మిథనాల్ ఎకానమీ' కార్యక్రమం భారతదేశ చమురు దిగుమతి బిల్లు, గ్రీన్‌హౌస్ వాయువు (జీహెచ్‌జీ) ఉద్గారాలను తగ్గించడం మరియు బొగ్గు నిల్వలు మరియు పురపాలక ఘన వ్యర్థాలను మిథనాల్‌గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.

మిథనాల్ తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రత్యామ్నాయ సముద్ర ఇంధనం. ఇది ఇతర సముద్ర ఇంధనం కంటే తక్కువ ఖర్చుతో కూడుకున్నది మరియు తీరప్రాంత నిల్వ మరియు బంకరింగ్ అవస్థాపన అభివృద్ధి పరంగా పొదుపుగా ఉంటుంది. నాళాలను మిథనాల్‌తో నడిచేలా మార్చడానికి అయ్యే ఖర్చు ఇతర ప్రత్యామ్నాయ ఇంధన మార్పిడుల కంటే చాలా తక్కువగా ఉంటుంది. చికిత్స తర్వాత ఖరీదైన ఎగ్జాస్ట్ గ్యాస్ అవసరం లేదు మరియు ఒక ద్రవ ఇంధనంగా, మిథనాల్‌ను నిర్వహించడానికి ఇప్పటికే ఉన్న నిల్వ మరియు బంకరింగ్ మౌలిక సదుపాయాల కోసం చిన్న మార్పులు మాత్రమే అవసరమవుతాయి.

15% మిథనాల్‌ను గ్యాసోలిన్‌లో కలపడం వల్ల గ్యాసోలిన్/ముడి చమురు దిగుమతిలో కనీసం 15% తగ్గింపు ఉంటుంది. అదనంగా, ఇది పర్టిక్యులేట్ మ్యాటర్ ఎన్ఓఎక్స్ మరియు ఎస్ఓఎక్స్ పరంగా జీహెచ్‌జీ ఉద్గారాలను 20% తగ్గిస్తుంది, తద్వారా పట్టణ గాలి నాణ్యత మెరుగుపడుతుంది.ఐఈడబ్ల్యూ 2023 అనేది భారతదేశ జీ20 ప్రెసిడెన్సీలో జరిగిన మొదటి ప్రధాన కార్యక్రమం. ఇది 2070 నాటికి భారతదేశ ఉద్గారాలను సున్నా స్థాయికి తగ్గించడానికి కాప్26 లో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యొక్క ప్రతిజ్ఞను అనుసరిస్తుంది.

భారత ప్రభుత్వం పెట్రోలియం ఉ సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన భారతదేశ ఇంధన వారోత్సవం అన్ని ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యులు) భాగస్వామ్యంతో భారత ప్రభుత్వంలోని అత్యున్నత స్థాయిలో మద్దతునిచ్చే ఏకైక అంతర్జాతీయ ఇంధన కార్యక్రమం.

ప్రధాన మంత్రి ప్రత్యేక, ప్రజాదరణ పొందిన చొరవ పరీక్షా పె చర్చా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాక ఒత్తిడిని నియంత్రించి, ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడిందిః శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, జనవరి 26: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పాల్గొని, నిర్వహించనున్న జనాదరణ పొందిన కార్యక్రమం పరీక్షా పె చర్చ 2023 ముందు కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం విలేకరుల కార్యక్రమాన్ని నిర్వహించారు.

పరీక్షా పె చర్చ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి రూపొందించారు. ఇందులో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆయనతో జీవితం, పరీక్షలకు సంబంధించిన వివిధ అంశాలపై ముచ్చటిస్తారు. ఈ ఏడాది పరీక్షా పె చర్చ ఎడిషన్‌ను 27 జనవరి 2023న న్యూఢిల్లీలోని టల్కటోరా ఇన్‌డోర్ స్టేడియం నుంచి ఉదయం 11 గంటలకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్, ఇతర ప్రధాన టివి ఛానెళ్ళు ప్రత్యక్ష ప్రసారం చేస్తాయి.

విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించేందుకు, పరీక్షా పె చర్చను ఒక ప్రజా ఉద్యమంగా బలోపేతం చేయడం, ఈ ఏడాది పెరిగిన విద్యార్థుల భాగస్వామ్యం సహా పరీక్షా పె చర్చ ప్రాముఖ్యతను, అది చేస్తున్న సహాయం గురించి శ్రీ ప్రధాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ చేపట్టిన ఈ ప్రత్యేక, ప్రాచుర్యం పొందిన చొరవ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాక, వారు ఒత్తిడిని అధిగమించేందుకు, ఆరోగ్యం ఉండేందుకు తోడ్పడిందని అన్నారు. దాదాపు 2400 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా టల్కటోరా స్టేడియంలో ప్రధానమంత్రి పంచుకునే జ్ఞాన గుళికల ద్వారా లబ్ధి పొందనున్నారు. అదే సమంలో కోట్లాది మంది విద్యార్థులు తమ తమ పాఠశాలల నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూస్తారన్నారు.

ఈ ఏడాది 38.80 లక్షల నమోదులు జరిగాయని మంత్రి తెలిపారు. ఇందులో 16 లక్షల మంది రాష్ట్ర బోర్డులకు చెందినవారన్నారు. ఇది, 2022లో జరిగిన పిపిసికి చేసుకున్న నమోదు (15.73 లక్షలు) కన్నా రెండు రెట్ల కన్నా ఎక్కువ. ఈ రిజిస్ట్రేషన్లు 155 దేశాల నుంచి చేసుకున్నారు. అంతేకాకుండా, 20 లక్షల ప్రశ్నలను అందుకున్నామని, ఎన్‌సిఇఆర్‌టి కుటుంబ ఒత్తిడి, ఒత్తిడి నిర్వహణ, అనైతిక పద్ధతులను నిరోధించడం, ఆరోగ్యంగా ఉండడం, కెరీర్ ఎంపికలు తదితరాలు సహా పలు అంశాలపై వచ్చిన ప్రశ్నలను షార్ట్ లిస్ట్ చేసింది.

కళా ఉత్సవ్ పోటీలో 80మంది విజేతలు, దేశం నలు మూలల నుంచి 102 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు 27 జనవరి 2023న జరుగనున్న ప్రధాన కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరై ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. పాల్గొంటున్న విద్యార్థులను రాజ్‌ఘాట్, నదైవ్ అతల్, ప్రధానమంత్రి మ్యూజియం, కర్తవ్యపథ్ తదితర జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలకు తీసుకువెళ్ళనున్నారు.ఇది మన సుసంపన్నమైన వారసత్వాన్ని వారికి పరిచయం చేస్తుంది. కళా ఉత్సవ్ విజేతలు, రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు 26 జనవరి 2023న జరుగనున్న గణతంత్ర దినోత్సవ పెరేడ్‌ను, 29 జనవరి 2023న జరుగనున్న బీటింగ్ రిట్రీట్‌ను వీక్షించనున్నారని శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు.

ప్రధానమంత్రి 2018లో ఎగ్జామ్ వారియర్స్ అన్న పుస్తకాన్ని రచించారని మంత్రి పట్టి చూపారు ఈ పుస్తకం విశేష విజయాన్ని పరిగణనలోకి తీసుకుని, దానిని 11 భారతీయ భాషలు - అస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు, ఉర్దూలలో ప్రచురిస్తున్నారు. సవరించిన హిందీ ఉ ఇంగ్లీషు భాషల ఎడిషన్లను కూడా ప్రచురించినట్టు చెప్పారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని 23 జనవరిన దేశ వ్యాప్తంగా 500 జిల్లాలలో పిపిసి-2023కు ముందుగా పెయింటింగ్ పోటీని నిర్వహించినట్టు మంత్రి తెలిపారు. నేతాజీకి నివాళులు అర్పించిన అనంతరం కెవి, ఎన్‌వి, రాష్ట్ర బోర్డులు, సిబిఎస్ఇ అనుబంధ పాఠశాలలకు చెందిన 50000 విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి ఎగ్జామ్స్ వారియర్స్ బుక్‌లో ఇచ్చిన గుళికలే ఈ పెయింటింగ్‌లకు ఇతివృత్తం.

జాతీయ అత్యవసర వైద్య బృందాల వ్యవస్థ అభివృద్ధిపై జరిగిన సంప్రదింపుల వర్క్‌షాప్‌లో పాల్గొన్న డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, జనవరి 26:విపత్తు/అత్యవసర ప్రతిస్పందన కోసం దేశంలో సమర్థ, పరిస్థితికి తగిన విపత్తు/అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ అభివృద్ధి చెందాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు.

" వైవిధ్యభరితమైన భూభాగాలు, భౌగోళిక ప్రాంతంలో విస్తరించి ఉన్న భారతదేశం ఇతర దేశాలు అనుకరించే విధంగా సొంత వ్యవస్థ కలిగి ఉండాలి ." అని డాక్టర్ మాండవీయ అన్నారు. ఈ రోజు ఢిల్లీలో జరిగిన నేషనల్ ఎమర్జెన్సీ మెడికల్ టీమ్ (ఔఇఓ) ఇండియా సంప్రదింపుల వర్క్‌షాప్‌లో డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రసంగించారు.

వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రపంచవ్యాప్తంగా అమలు జరుగుతున్న ఉత్తమ విధానాలు,పద్ధతులను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని డాక్టర్ మాండవీయ అన్నారు. గత కొన్ని దశాబ్దాల్లో దేశంలో అత్యవసర, విపత్తుల సమయంలో అమలు చేసిన ప్రతిస్పందన చర్యలకు,అంతర్జాతీయ ఉత్తమ విధానాలను మేళవించి అత్యుత్తమ వ్యవస్థ రూపకల్పన జరగాలని డాక్టర్ మాండవీయ అన్నారు. జాతీయ అత్యవసర ప్రతిస్పందన, నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి వివిధ అంశాల్లో శిక్షణ , సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు వివిధ స్థాయిల్లో అమలు జరగాలని అన్నారు.

''క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఎదుర్కొని తగిన విధంగా చర్యలు అమలు చేసే విధంగా దేశంలో ప్రమాణాల మేరకు వ్యవస్థ అభివృద్ధి చెందాలి. పరిస్థితికి అనువుగా దీనిలో మార్పు చేయడానికి వీలు కల్పించాలి" అని డాక్టర్ మాండవీయ అన్నారు. అత్యవసర పరిస్థితిలో స్పందించి నివారణ చర్యలు అమలు చేస్తున్న అన్ని వర్గాలను ఒక వేదిక పైకి తెచ్చి విధానం, వ్యూహం,చర్యలు, బాధ్యతలు చర్చించడానికి రెండు రోజుల వర్క్‌షాప్ ఏర్పాటయింది. ప్రామాణిక విపత్తు ప్రతిస్పందన కుఅంశాల ఆధారంగా దేశంలో ప్రత్యేకంగా పటిష్టంగా వ్యవస్థ అమలు చేయడానికి దీనిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారు.

జీ-20 ఆరోగ్య ప్రాధాన్యతా రంగాల్లో ఆరోగ్య అత్యవసర పరిస్థితుల నివారణ, సంసిద్ధత, ప్రతిస్పందన అంశం ఒకటిగా ఉంది. కేరళలోని తిరువనంతపురంలో (18-20 జనవరి 2023) జీ-20 హెల్త్ వర్కింగ్ గ్రూప్ సమావేశం ముగిసిన వెంటనే ఇది మొదటి సమావేశం.

ఎన్‌డిఎంఎ, ఎన్‌డిఆర్ఎఫ్, రాష్ట్ర సంస్థలు, అత్యవసర సేవలు అందిస్తున్న సంస్థలు, చికిత్సా కేంద్రాల మధ్య సమన్వయం సాధించి జాతీయ అత్యవసర వైద్య బృందాల వ్యవస్థను అభివృద్ధి చేయాలని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యవస్థల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా పని చేస్తున్నాయని అన్నారు. అన్ని వ్యవస్థల మధ్య సమన్వయం సాధించినప్పుడు మాత్రమే ఆశించిన ఫలితాలు స్పష్టం చేశారు. వ్యవస్థలో అన్ని రంగాల మధ్య సమన్వయం సాధించడానికి చర్యలు అమలు జరగాలని పేర్కొన్నారు.

విపత్తులు, ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రస్తుతం సాంప్రదాయిక పద్ధతిలో అమలు జరుగుతున్న ప్రతిస్పందన వ్యవస్థలో నమూల మార్పులు తీసుకురావాలనినేషనల్ ఎమర్జెన్సీ మెడికల్ టీమ్ నిర్ణయించింది. విపత్తులు, ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఒక బృందంగా ఏర్పడి బాధిత ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉండే వైద్య సౌకర్యాలు వినియోగించుకుని వైద్యపరమైన ప్రతిస్పందన చర్యలు చేపడతారు. అత్యవసర పరిస్థితి /విపత్తు,ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు అమలు చేయాల్సిన చర్యలు, తీవ్రత తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలు దాదాపు ఒకే విధంగా ఉంటాయి. సహాయ చర్యలు అమలు చేయడానికి వచ్చిన బృందాలు సమర్థంగా పనిచేయడానికి బృందం సభ్యులకు వైద్యపరమైన నైపుణ్యాలతో పాటు క్షేత్ర స్థాయిలో సహాయ చర్యలు అమలు చేస్తున్న ఇతర వ్యవస్థలతో సమన్వయం అవసరముంటుంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం వ్యవస్థలో మార్పులు తెచ్చి ప్రతిస్పందన వ్యవస్థను పటిష్టం చేయాలని నిర్ణయించింది.దీనికోసం రంగాల మధ్య సమన్వయం సాధించడానికి, సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమాలు అమలు చేయాలని నిర్ణయించారు. దీనికోసం ప్రపంచం వివిధ ప్రాంతాల్లో అమలు జరుగుతున్న విధానాలను గుర్తించాలని అధికారులు భావిస్తున్నారు.

రెండు రోజుల వర్క్‌షాప్‌లో (తి) వ్యవస్థ (తితి) సిబ్బంది (తితితి) సామాగ్రి (తిల) విధానం సహా అత్యవసర వైద్య బృందాలకు సంబంధించిన నాలుగు కీలకమైన అంశాలపై చర్చలు జరుగుతాయి.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ. లవ్ అగర్వాల్, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ హితేష్ కుమార్ ఎస్ . మక్వానా, ఎన్‌డిఎంఎ సంయుక్త కార్యదర్శి శ్రీ కునాల్ సత్యార్థి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అతుల్ గోయెల్, సీజీహెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ అంజనా రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, మిజోరం, ఒడిశా, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, ఉత్తరాఖండ్, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల అదనపు ప్రధాన కార్యదర్శులు, ఎయిమ్స్ గౌహతి, ఎయిమ్స్ పాట్నా, ఎయిమ్స్ జోధ్‌పూర్, ఎయిమ్స్ గోరఖ్‌పూర్, ఎయిమ్స్ నాగ్‌పూర్, ఎయిమ్స్ కళ్యాణి, ఎయిమ్స్ భోపాల్, ఎయిమ్స్ భువనేశ్వర్, ఎయిమ్స్ ఉత్తరాఖండ్ డైరెక్టర్లు , భారతీయ సాయుధ దళాల సభ్యులు, జిప్మార్, నిమ్హాన్స్, పీజీఐఎంఈఆర్ లాంటి జాతీయ సంస్థల ప్రతినిధులు, డైరెక్టర్లు. , ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భారతదేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్ కూడా హాజరయ్యారు.

మిల్లెట్స్ మహోత్సవ్ - చిరుధాన్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఫుడ్ ప్రాసెసింగ్ రంగం

న్యూఢిల్లీ, జనవరి 26:ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2023ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో, పోషకాహార ప్రయోజనాలు, చిరుధాన్యాల వినియోగం మరియు ఎగుమతి సామర్థ్యం, విలువ జోడింపుపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ దేశంలోని 20 రాష్ట్రాలు, 30 జిల్లాల్లో మిల్లెట్ మహోత్సవ్‌ను నిర్వహిస్తోంది. మాండ్లా (మధ్యప్రదేశ్), విజయనగరం (ఆంధ్రప్రదేశ్), భోజ్‌పూర్ (బీహార్), మహబూబ్‌నగర్ (తెలంగాణ), ధర్మపురి (తమిళనాడు), ఆగ్రా (ఉత్తరప్రదేశ్), కర్బీ అంగ్లాంగ్ (అస్సాం), విరుదునగర్ (తమిళనాడు), డాంగ్ ఉన్నాయి. (గుజరాత్) , పార్వతీపురం మన్యం (ఆంధ్రప్రదేశ్), కొమరం భీమ్ (తెలంగాణ), అల్మోరా (ఉత్తరాఖండ్), నువాపాడ (ఒడిశా), బటిండా (పంజాబ్), పాలక్కాడ్ (కేరళ), దావంగెరె (కర్ణాటక), తాపి (గుజరాత్), బర్మార్ (రాజస్థాన్), కులు (హిమాచల్ ప్రదేశ్), తుమకూరు (కర్ణాటక), భింద్ (మధ్యప్రదేశ్), నందుర్బార్ (మహారాష్ట్ర), జోధ్‌పూర్ (రాజస్థాన్), సుక్మా (ఛత్తీస్‌గఢ్), మహేంద్రగఢ్ (హర్యానా), అలీగఢ్ (ఉత్తరప్రదేశ్), కాలింపాంగ్ (పశ్చిమ బెంగాల్) , ఖుంటి (జార్ఖండ్) మరియు జముయి (బీహార్) జిల్లాల్లో మిల్లెట్ మహోత్సవ్‌ను నిర్వహిస్తోంది.

2023 జనవరి 21-22 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని మాండ్లా నుండి ప్రారంభమైన 'మిల్లెట్స్ మహోత్సవ్' కింద మంత్రిత్వ శాఖ యొక్క పీ ఎం ఎఫ్ ఎం ఈ (ఖఓఈఇ) పథకం కింద ఈవెంట్‌ల శ్రేణిని నిర్వహ

ఈ-కోర్ట్ ప్రాజెక్ట్ ఇనిషియేటివ్స్ అవార్డు విజేతలను సత్కరించిన కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ, జనవరి 26:ఈ-కోర్ట్ ప్రాజెక్ట్ అవార్డు విజేతలను సత్కరించేందుకు న్యాయ శాఖ మంగళవారం నాడు న్యూఢిల్లీలోని జైసల్మేర్ హౌస్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ కిరెన్ రిజిజు, కేంద్ర సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్ పి సింగ్ బఘెల్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యాక్సెస్ నుండి జస్టిస్ డివిజన్ వరకు డెస్క్ క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు, దాని దిశ (డిజైనింగ్ ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ ఫర్ జస్టిస్ ఫర్ జస్టిస్) కింద పౌరుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రధానంగా చేపడుతుంది.

సాధ్యమైనంత త్వరగా న్యాయం అందాలి. నేడు, కోర్టుల్లో దాదాపు 4.90 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఈ కేసు భారాన్ని తగ్గించడంలో కోర్టుల సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుంది.

జైసల్మేర్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ రూమ్‌లో మీడియాను ఉద్దేశించి శ్రీ కిరణ్ రిజిజు మాట్లాడుతూ గౌరవనీయులైన సిజెఐ డివై చంద్రచూడ్ మార్గదర్శకత్వంలో న్యాయ శాఖ నిరంతరం ఈకమిటీ, సుప్రీంకోర్టుతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తోందని అన్నారు. న్యాయ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, ప్రొఫెసర్ ఎస్ పి సింగ్ బఘెల్ కూడా న్యాయ శాఖ లో వివిధ పౌర-కేంద్రీకృత సేవలను ప్రశంసించారు, ఇది న్యాయ వ్యవస్థలో అందరినీ కలుపుకొని, అందరికీ అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. కేసుల పెండింగ్‌ను తగ్గించేందుకు కోర్టులలో ఏఐ టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌పై కూడా ఆయన ప్రముఖంగా మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా న్యాయ్' దార్శనికతతో, కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు మార్గనిర్దేశంలో చివరి మైలు వరకు న్యాయం అందడంలో అద్భుతమైన కృషి జరుగుతోంది. న్యాయస్థానాల ఐసిటి చొరవ ద్వారా మార్పులు చేపట్టే దృక్పథంతో ఈ కమిటీ, సుప్రీం కోర్టు సన్నిహిత సహకారంతో ఈ-కోర్టు ప్రాజెక్ట్ అద్భుతమైన విజయాలతో ముందుకు దూసుకుపోతోంది.

కంటి వెలుగుతో పేదలకు లాభం : పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, జనవరి 26: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో పేదల ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దాసరి సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో కంటి పరీక్షల తీరును పరిశీలించిన అనంతరం అవసరం ఉన్న వారికి కంటి అద్దాలను ఎమ్మెల్యే స్వయంగా అందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో అంధత్వం లేకుండా చేయాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ఉచితంగా పరీక్షలు, కంటి అద్దాలతోపాటు అవసరం ఉన్న వారికి కంటి శస్త్ర చికిత్సలు కూడా ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాసరి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పీటీ-సీ బండారి రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మెన్‌లు దాసరి చంద్రారెడ్డి, మాదిరెడ్డి నరసింహా రెడ్డి, యూత్ మండల ధ్యక్షుడు కొయ్యడ విక్రం, సర్పంచ్ ఆడెపు వెంకటేష్, ఎంపీటీ-సీశ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, తాడిశెట్టి శ్రీకాంత్, గాండ్ల సతీష్, సదయ్య, రమేష్, మల్లయ్య, శ్రీనివాస్, కుంట మల్లమ్మ, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా కోర్టుల్లో 4.90కోట్ల పెండింగు కేసులు

న్యూ డిల్లీ జనవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వందమంది దోషులు తప్పించుకున్న పర్లేదు గానీ ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు అనే స్లోగన్ పై భారతీయ శిక్షాస్మతి నడుస్తోంది. అయితే న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించిన బాధితులకు సత్వర న్యాయం చేయకుండా ఏళ్లకు ఏళ్లు పెండింగ్ పెట్టడం కూడా వారిని తిరస్కరించడమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ చిక్కుముడిని విప్పాల్సిన న్యాయస్థానాలు.. ప్రభుత్వాలు మిన్నకుండిపోతున్నాయనే విమర్శలు కొంతకాలంగా వెల్లువెత్తుతు న్నాయి. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 4.90కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయని పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కోర్టులు.. ప్రభుత్వాలు అనుసరిస్తున్న నాన్చుడు ధోరణి చూస్తుంటే ఈ కేసులన్నీ పరిష్కారం కావడానికి సుమారు వందేళ్ళైనా పట్టే అవకాశం ఉందనే కామెంట్స్ విన్పిస్తున్నాయి. కొన్ని కేసుల్లో బాధితులకు వెంటనే న్యాయం జరుగుతుండగా మరికొన్ని కేసులు మాత్రం ఏళ్లకు ఏళ్లు పెండింగులో ఉంటున్నాయి. దీంతో బాధితులు న్యాయం కోసం కళ్లుకాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. కొన్ని కేసులైతే 10 ఏళ్లు.. 15 ఏళ్లు.. 20 ఏళ్లు అంటూ సాగుతుండటం గమనార్హం. ఇటీవల కలకత్తా కోర్టు ఓ పురాతన కేసులో తీర్పును ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో వేసిన పిటిషన్ ను ఇటీవల కోర్టు కేసు కొట్టివేసిన ఘటన అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ కేసులో పిటిషన్ వేసిన బాధితులు ఎవరూ హాజరు కాకపోవడంతో కోర్టు కేసు కొట్టి వేసినట్లు సమాచారం. కాగా పెండింగ్ కేసుల విషయంపై కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు విలేకరుల సమావేశంలో స్పందించారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 4.90 కోట్ల కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ కేసుల పరిష్కారానికి న్యాయ వ్యవస్థతో కలిసి ప్రభుత్వం కలిసి పని చేయాలని సూచించారు. అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. సుప్రీం కోర్టు ఈ కమిటీ చీఫ్ గా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీ.వై చంద్రచూడ్ పెండింగ్ కేసుల పరిష్కారానికి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. 4.90 కోట్ల పెండింగ్ కేసులు అనేది పెద్ద సంఖ్య అని తెలిపారు. అంటే న్యాయం కోసం కోట్ల మంది వేచి చూస్తున్నారని వెల్లడించారు. న్యాయం జరుగడం ఆలస్యం అవుతుందంటే వారిని తిరస్కరించడంగానే భావించాల్సి ఉంటుందన్నారు. వీలైనంత వరకు కక్షిదారులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.. న్యాయస్థానాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకోవడం ద్వారా పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించుకోవచ్చునే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా దేశంలో 4.90కోట్ల పెండింగ్ కేసులంటే మాత్రం న్యాయానికి 'సంకెళ్లు' వేసినట్లే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

అక్రమాలపై పంజా విసిరే "సింగం"

-పౌర సరఫరాల శాఖ కు వన్నె తెచ్చే లా మాచన రఘునందన్

హైదరాబాద్ జనవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాచన రఘునందన్.. ఇపుడు దేవర కొండ లో ఓ సెన్సేషన్ గా మారారు. ఎన్ఫోర్స్ మెంట్ అన్న పెరుకు సార్థకత చేకూరుస్తున్నారు ఈ అధికారి. అక్రమాల పై తన దైన శైలిలో ఉక్కు పాదం మోపుతున్నారు. తప్పు చేస్తున్న వారి తుప్పు వదలగొడుతున్నారు. ఎదో వచ్చాం.. వెళ్ళాం అన్న చందాన వ్యవహరించే కొందరు అధికారులకు భిన్నంగా "మాచన" రియల్ ఆఫీసర్ గా ఓ ఉదాహరణ గా నిలుస్తున్నారు. తాజాగా దేవర కొండ బస్ డిపో లో చమురు సరఫరా ఉదంతం తో ..ఇలా కూడా జరుగుతుందా అని ఉలిక్కి పడేలా చేశారు మాచన రఘునందన్. పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ గా గతేదాది భాధ్యత తీసుకున్న రఘునందన్ పౌర సరఫరాల శాఖ కు వన్నె తెచ్చే లా .. అధికారి అంటే ఇతనే రా..అని జనం భావించేలా విధి నిర్వహణ లో బుల్లెట్ లా దూసుకెళ్తున్నారు. సామాన్యుడి ఆయుధంగా,జన సామాన్యం లో పేరు తెచ్చుకున్నారు. అందిన కాడికి దండుకుందాం..దీపం వుండగానే ఇల్లు చక్క బెట్టుకుందాం అని భావించే కొందరు అధికారులకు మన "మాచన" కు ఎంతో తేడా.!

ప్రజా పంపిణీ వ్యవస్థ లో తేడాల పై కొరడా ఝుళిపించి మరీ.. భాధ్యతా రాహిత్యం గా ఉన్న రేషన్ డీలర్ల దుమ్ము దులుపుతున్నారు. దేవర కొండ బస్ డిపో లో ఇంధనం సరఫరా చేసిన వ్యవహారం లో గత మూడు నెలల్లో నే ముగ్గురిని మార్చడం పలు సందేహాలకు తావిచ్చెలా ఉండటం తో సోమవారం నాడు సమగ్రంగా విచారణ జరిపారు. నాగర్ కర్నూల్ కు చెందిన ఓ పెట్రో డీలర్ ఎంత తక్కువ కు డీజిల్ సరఫరా చేశారు. "ఉన్నత" స్థాయి పలుకుబడి తో వచ్చిన సదరు సప్లై దారున్ని జనవరి మొదటి వారం లో నే .."ఇక మీ ఇంధనం వద్దు" అని ఆపడం లో జరిగిందేమిటి .అన్న ప్రశ్నలకు సోమవారం జరిగిన తనిఖీ తో ఆసక్తి కరమైన అంశాలు బయటికి వచ్చాయి. తనిఖీ చేసిన ఎన్ఫోర్స్ మెంట్ అధికారి రఘునందన్ గురించి కూడా.. ఎవరితను ఎక్కడినుంచి వచ్చాడు.అని కూడా ఆరా తీసినట్టు తెలిసింది. కొందరు రెవెన్యూ ఉద్యోగుల కు ఫోన్లు చేసి "మాచన రఘునందన్" ఎవరు . మా డిపో లో కి వచ్చి మరీ తనిఖీ చేశారు. అని వాకబు చేసినట్టు తెలిసింది. లోలోపల జరిగిన లోగుట్టు బయటకు ఎలా పొక్కింది అన్న విషయం పై డిపో లో తర్జన భర్జనలు పడ్డట్టు సమాచారం. డిపో లో తనిఖీ సంధర్భంగా నాగర్ కర్నూల్ నుంచి సరఫరా అయ్యిన ఇంధనం మూలంగా నే అద్దె బస్సుల కు సాంకేతికంగా నష్టం జరిగినట్లు వెల్లడి కావడం తో.. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం ఎంటి అన్న కోణం లో రఘునందన్ విచారణ జరిపారని తెలిసింది.

సదరు చమురు డీలర్ నాణ్యతా, పరిమాణం లో కూడా ప్రమాణాలు పాటించక పోవడం వల్లే .."ఇక చాలు" అని చెప్పి జనవరి రెండో వారం నుంచి పోలే పల్లి కి చెందిన డీలర్ కు అనుమతి ఇచ్చినట్టు తెలిసింది. చమురు కంపెనీలు డీలర్ కు లీటర్ పై 1.80 పైసల కమిషన్ ఇస్తారు. ఐతే దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న డీలర్ తక్కువ ధరకు సరఫరా అవకాశనీ దక్కిచుకుంటే, నాణ్యత తక్కువ గా ఉంటుంద?! అన్న కోణం లో దేవరకొండ ఆర్టీసీ డిపో అంత గా ఆలోచించ లేక పొయింది అని తెలుస్తుంది.

సమస్యలను పరిష్కరించేందుకు మౌలిక సదుపాయాల కమిటీ గ్రూపు 10వ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, జనవరి 26: వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలుకు సంబంధించి ఉనికిలో ఉన్న అంతర్ మంత్రిత్వ శాఖ సమస్యలను పరిష్కరించేందుకు మౌలిక సదుపాయాల కమిటీ గ్రూపు 10వ సమావేశానికి మంగళవారంనాడు కేంద్ర రోడ్డు రవాణా డ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ అధ్యక్షత వహించారు. పిఎం గతిశక్తి పథక పురోగతిని వేగవంతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టినట్టు శ్రీ గడ్కరీ తెలిపారు.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయెల్, కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, కేంద్ర పర్యావరణ, అటవీ డ పర్యావరణ మార్పు, శ్రామికులు డ ఉపాధిశాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్, ఆర్‌టిడహెచ్ డ పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వికె సింగ్ (రిటైర్డ్), విద్యుత్ శాఖ సహాయమంత్రి శ్రీ క్రిషన్ పాల్ గుజ్జర్, ఓడరేవులు, షిప్పింగ్ డ జలమార్గాల శాఖ సహాయమంత్రి శ్రీ శ్రీపాద్ నాయక్, రక్షణడ పర్యాటక మంత్రిత్వ శాఖ సహాయమంత్రి శ్రీ అజయ్‌భట్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రోడ్డు రవాణా డ రహదారులు (ఎంఒఆర్‌టిహెచ్) మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఒడి), పర్యావరణం, అడవులు, పర్యావరణ మార్పు (ఎంఒఇఎఫ్‌సిసి), రైల్వే మంత్రిత్వ శాఖ (ఎంఒఆర్), వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఒసిఐ), విద్యుత్ మంత్రిత్వ శాఖ (ఎంఒపి), పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఒసిఎ), భారత జాతీయ రహదారుల ప్రాధికరణ సంస్థ (ఎన్‌హెచ్ఎఐ), నేషనల్ హైవేస్ అండ్‌స్ట్రాక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ ఐడిసిఎల్) సీనియర్ అధికారులు, రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేసేందుకు చర్చించేందుకు వివిధ అంశాలను అజెండాలో పొందుపరిచారు. ఇందులో పెండింగులో ఉన్న అటవీ, పర్యావరణ అనుమతులు, పని అనుమతులు/ ఆమోదాలు, భూమి కేటాయింపు/ బదిలీ ఖరారు, నిధుల విడుదల వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. పర్యావరణం/ అడవులు/ వన్యప్రాణులు, రైల్వేలు, విద్యుత్ కు సంబంధించిన ఆమోదాలు, పర్యావరణ అనుమతులు,రైల్వేలు డఎంఒఆర్‌టిహెచ్ భూ విధానాలు, పర్యావరణ, అటవీ అనుమతులకు సమగ్రమైన మార్గదర్శకాలను రూపొందించడం సహా విధానపరమైన వివిధ అంశాలను కూలంకుషంగా చర్చించారు.

పైన పేర్కొన్న అంశాలలో అనుమతుల ప్రక్రియను వేగవంతం చసి, అమలు అయ్యే ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా సంబంధిత అధికారులను నిర్దేశించారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తయ్యేందుకు సమావేశంలో లేవనెత్తిన పలు అంశాలను పరిశీలించి,పరిష్కరించేందుకు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/ విభాగాలు అంగీకరించాయి.

'జీవితానికి మిల్లెట్‌లు: గంగా బేసిన్‌లో వాతావరణాన్ని తట్టుకోగల స్థానిక కమ్యూనిటీలను అభివృద్ధి చేయడం' అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించిన నమామి గంగే .

న్యూఢిల్లీ, జనవరి 26:ఎనేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎమ్‌సిజీ) మరియు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ) న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో 'మిల్లెట్స్ ఫర్ లైఫ్ (పర్యావరణానికి జీవనశైలి): డెవలపింగ్ క్లైమేట్ రెసిలెంట్ లోకల్ కమ్యూనిటీస్' అనే అంశంపై ఒక రోజు జాతీయ స్థాయి సెమినార్‌ను నిర్వహించింది. విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు మరియు అభ్యాసకులతో సహా మిల్లెట్ సాగు మరియు మార్కెటింగ్ ప్రమోషన్‌కు సంబంధించిన అనేక అంశాలతో పాల్గొన్న నిపుణులను సెమినార్ అనుసంధానించింది. గంగా బేసిన్‌లో సహజ వ్యవసాయం మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి వివిధ వ్యూహాలపై విస్తృతమైన చర్చలు జరిగాయి. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం (ఐవైఎం)గా ప్రకటించింది. మిల్లెట్‌ను ప్రోత్సహించేందుకు దేశంలో సామూహిక ఉద్యమానికి పిలుపునిచ్చిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ..మిల్లెట్ ద్వారా పోషకాహార ప్రచారాన్ని ప్రోత్సహించాలని కోరారు.

స్థానిక కమ్యూనిటీలలో మిల్లెట్ ఆధారిత సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా సెమినార్ దిశానిర్దేశం చేసింది

డీజీ,ఎన్ఎంసీజీ గంగా ప్రహారీలను నమామి గంగే కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌లుగా పిలుస్తుంది

ఎక్కువ మంది రైతులు మిల్లెట్ల సాగు ద్వారా డబ్బు ఆర్జించే సవాలును పరిష్కరించాలి- డీజీ,ఎన్ఎంసీజీమనం మన దృక్పథాన్ని మార్చుకోవాలి మరియు మన స్వదేశీ సాంప్రదాయ జ్ఞానంలో స్థిరమైన జీవనానికి మారాలి-సీఈఓ,ఎఫ్ఎస్ఎస్ఏఐ

గంగా పరీవాహక ప్రాంతంలో స్థిరమైన అభివృద్ధి మరియు సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి పరివర్తన సాధనంగా మిల్లెట్‌ను స్వీకరించడానికి చర్చలను ప్రారంభించడం మరియు వ్యూహాలను రూపొందించడం ఈ సెమినార్ లక్ష్యం. సెమినార్ స్థానిక కమ్యూనిటీలలో మిల్లెట్ ఆధారిత సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా దిశానిర్దేశం చేసింది. ఇది స్థానిక ఆదాయాలను పెంపొందించడానికి మరియు లైఫ్ లక్ష్యాన్ని సాధించడానికి మిల్లెట్ ఆధారిత ప్రత్యామ్నాయ జీవనోపాధికి నైపుణ్యాలను పెంపొందించడంపై అవగాహనను కూడా ఇచ్చింది. అంతేకాకుండా గ్రాస్ రూట్ స్థాయిలలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను ఏకీకృతం చేయడం ద్వారా లింగ సమానత్వం మరియు సామాజిక చేరిక (జీఈఎస్ఐ) అమలు చేయబడుతుందని సెమినార్ విజయవంతంగా నిర్ధారించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం (ఐవైఎం)గా ప్రకటించింది. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరం 2023ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్‌ను ప్రోత్సహించేందుకు దేశంలో సామూహిక ఉద్యమానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

ఎన్ఎంసిజీ డీజీ శ్రీ జి. అశోక్ కుమార్ గంగా పునరుజ్జీవనానికి గంగా ప్రహారీలు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఐక్యరాజ్యసమితి నమామి గంగను 'సహజ ప్రపంచాన్ని పునరుద్ధరించడానికి టాప్ 10 ప్రపంచ పునరుద్ధరణ ఫ్లాగ్‌షిప్‌లలో ఒకటిగా' గుర్తించడాన్ని ప్రస్తావిస్తూ గంగా ప్రహారీలను సాధించినందుకు ఘనత పొందారు. మరియు వారిని నమామి గంగే కార్యక్రమానికి 'బ్రాండ్ అంబాసిడర్‌లు' అని పిలిచారు. భారతీయ సంప్రదాయంలో భాగమైన గ్రామాలలో నివసించే ప్రజలు తీసుకునే ప్రధాన ఆహారంలో అంతర్భాగమైన మిల్లెట్ యొక్క ప్రాముఖ్యతను శ్రీ కుమార్ నొక్కి చెప్పారు. "పశ్చిమ దేశాలను గుడ్డిగా అనుసరిస్తున్న కారణంగా మన స్వంత దేశపు సాంప్రదాయ జ్ఞానాన్ని మనం మరచిపోయాము. ఇది మన మూలాల్లోకి తిరిగి వెళ్లాల్సిన సమయం "అని అన్నారాయన. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ అమృత్ కాల్ యొక్క ప్రాణ్ - అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క లక్ష్యం, వలసవాద మనస్తత్వ జాడను వదిలించుకోవడం, ఐక్యత మరియు కర్తవ్య భావం గురించి గర్వించాలని చెప్పారు.

"మనం మిల్లెట్ల సాగును డబ్బును ఆర్జించే మార్గంగా మార్చాలి. తద్వారా ఎక్కువ మంది రైతులు దీనికి మారతారు. అందులో భాగంగా 'మిల్లెట్ క్యాంపెయిన్'ని రైతులకు లాభసాటిగా మార్చాలి' అని శ్రీ కుమార్ అన్నారు "రాబోయే కొన్నేళ్లలో గంగా బేసిన్‌ను మిల్లెట్ బేసిన్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తాం. తక్కువ నీటి వినియోగం, ఆర్థికంగా లాభదాయకమైన మరియు పర్యావరణ అనుకూలమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించడానికి జాతీయ నీటి మిషన్ ద్వారా 2019లో ప్రారంభించబడిన 'సాహి ఫసల్' ప్రచారాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

ఫుడ్ సేఫ్టీ డ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సీఈఓ శ్రీ గంజి కమల వర్ధనరావు భారతదేశంలో మారుతున్న ప్రజల వినియోగ విధానాలను నొక్కి చెప్పారు. మనం తినే ఆహారం యొక్క పోషక విలువపై ఆధారపడిన ఆహారపు అలవాట్లకు పిలుపునిచ్చారు. "మన దృక్పథాన్ని మార్చుకోవాలి మరియు మన స్వంత దేశం యొక్క సాంప్రదాయ జ్ఞానంలో పాతుకుపోయిన స్థిరమైన జీవనానికి మారాలి" అని అన్నారాయన.

మన గ్రహం మీద 2800 రకాల్లో లభ్యమయ్యే మిల్లెట్‌లను సూపర్‌ఫుడ్‌గా ఫుడ్ సైంటిస్ట్ డాక్టర్ ఖాదర్ వల్లి పేర్కొన్నారు. పుష్కలమైన ఫైబర్ కంటెంట్ కారణంగా మన రోగనిరోధక శక్తిని బాగా మెరుగుపరుస్తుందని, స్థిరమైన అభివృద్ధికి మిల్లెట్ ముఖ్యమైనదని ఆయన నొక్కి చెప్పారు. "మిల్లెట్స్ మన సాంప్రదాయ ఆహారం, ఇది అవసరమైన పోషకాలకు మూలం. భారతదేశంలో ప్రబలంగా ఉన్న ఇతర ధాన్యాలు ఒక విధంగా లేదా మరొక విధంగా విధించబడతాయి, "అని ఆయన అన్నారు. "మిల్లెట్లు ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువ నీటిని తీసుకుంటాయి కాబట్టి నీటి సంరక్షణ కోణం నుండి కూడా ముఖ్యమైనవి." అన్నారు. భారతదేశం పెద్ద ఎత్తున మిల్లెట్ల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని అతను తెలిపారు. సాంప్రదాయ ఆహారపు అలవాట్లకు తిరిగి వెళ్లాలని ఆయన అన్నారు.

సెమినార్ ప్రారంభ సెషన్‌లో ఎన్ఎంసిజి డిజి శ్రీ జి. అశోక్ కుమార్, ఫుడ్ సైంటిస్ట్ డాక్టర్ ఖాదర్ వల్లి, ఎఫ్ఎస్ఎస్ఎఐ సిఇఒ శ్రీ గంజి కమలా వి.రావు పాల్గొన్నారు.

బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ముహూర్తం ఖరారు : మంత్రి గంగుల

నల్గొండ జనవరి 26:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి సర్వం సిద్ధమైందని, ఇప్పటికే పలుధపాలుగా బీసీ సంఘాలతో సమావేశమై 32 బీసీ కులాలను ఏకతాటిపైకి తెచ్చిన ప్రభుత్వం, కోకాపేట్, ఉప్పల్ భగాయత్లో కేటాయించిన వేల కోట్ల విలువైన 87.3 ఎకరాల్లో అన్ని పనులు పూర్తి చేసుకొని నిర్మాణాలు ప్రారంభించడానికి ముహూర్తం ఖరారు చేసిందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

ఫిభ్రవరి 5న కోకాపేట్లో, 6న ఉప్పల్ భగాయత్, పిర్జాదిగూడల్లో అయా సంఘాలతో సామూహికంగా భూమిపూజలు నిర్వహిస్తామన్నారు. బుధవారం హైదరాబాద్ దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్లో 32బీసీ కుల సంఘాల ప్రతినిధులతో పాటు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రావెంకటేశం, సంబందిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి మంత్రి గంగుల సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రి గంగుల మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వతంత్ర్య భారత చరిత్రలో ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా 41 బీసీ కులాల ఆత్మగౌరవం కోసం కేసీఆర్ అత్యంత విలువైన జాగలను హైదరాబాద్లో కేటాయించి వాటికి నిధులతో పాటు ఆయా కులాల ఆత్మగౌరవం ప్రతిభింబించేలా నిర్మించుకునే సువర్ణ అవకాశం సైతం ఆయా బీసీ కులసంఘాలకే కల్పించారన్నారు.

దీన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్డర్లు పొందిన ప్రతీ ఏక సంఘం మార్చి 31లోగా స్లాబులు పూర్తయ్యేలా నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. ఇప్పటికే అనుమతి పత్రాలు పొందిన ఏ బీసీ కులమైన ఈ గడువులోగా ముందుకు రాకపోతే ప్రభుత్వమే నిర్మాణాలను చేపడుతుందన్నారు. మిగతా సంఘాలు సైతం అతిత్వరలో నిర్ణయం తీసుకోవాలని సూచించారు మంత్రి గంగుల కమలాకర్. ఎట్టిపరిస్థితుల్లోనూ అన్ని బీసీ ఆత్మగౌరవ భవనాలు దసరాకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ ఆత్మగౌరవ భవనాల్లో కళ్యాణవేదికలు, సమావేశ మందిరాలు, విద్యార్థులకు హాస్టల్లు, రిక్రియేషన్ తదితర అన్ని సధుపాయాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

కోకాపేట, ఉప్పల్ భగాయత్ తదితర బీసీ ఆత్మగౌరవ భవనాల ప్రాంగణాల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌళిక వసతులను సైతం ఈనెలాఖరులోగా పూర్తి చేస్తామని ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో పాటు, హెచ్ఎండీఏ, విద్యుత్, వాటర్ వర్క్స్, ఆర్ అండ్ బీ తదితర అన్ని శాఖల అధికారులను సమన్వయపరిచి నిర్ణిత కాలంలో పనులు పూర్తయ్యేలా అడ్ హాక్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అదే విధంగా ఏక సంఘంగా ఏర్పడిన బీసీ కుల సంఘాలు నిర్మించుకునే భవనాలకు సైతం శాఖపరంగా అన్ని వసులు చూస

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం : ఎమ్మెల్యే జీఎంఆర్

మెదక్,జనవరి 26: (నేటినిజం ప్రతినిధి): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాల వయసు నిండిన యువతి యువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం ఎదుట నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశం అన్నారు. ఓటు హక్కు పవిత్రమైనదని పరిపాలనా విధానానికి ఆయుధం లాంటిదని అన్నారు. యువ ఓటర్లను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశ, రాష్ట్ర చట్టసభల్లో, స్థానిక స్వపరిపాలన సంస్థలలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు ఓటు హక్కు నాంది పలికిందన్నారు. ఓటరు విజ్ఞతతోనే ప్రజాస్వామ్య ప్రగతి, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో 18 సంవత్సరాలు వయసు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తహసిల్దార్ పరమేశం, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగాల వల్లే స్వేచ్ఛాజీవనం : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జనవరి 26:స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛవాయువులు పీలుస్తున్నామని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, దేశ పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమాన అవకాశాల్ని అందించడానికి పునరంకితం అయ్యే రోజని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గణ తంత్ర వేడుకల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు లోని స్కూల్ ఆవరణ, స్థానిక మసీదులో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ సాధన కోసం లెక్క చేయకుండా సీఎం కేసీఆర్ సాధించిన తెలంగాణ అనతికాలంలోనే దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని వెల్లడించారు. అనేక వినూత్న పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. భారత స్వాతంత్ర వజ్రోత్సవాలను నిర్వహించుకుని దేశ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటుకున్నామని అన్నారు. ఉద్యమ నాయకుడిగా తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సీఎం కేసీఆర్ సాధించిన తెలంగాణ అనతికాలంలోనే దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని వెల్లడించారు. అనేక వినూత్న పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..

అమరావతి: జనవరి 26: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ దివాకర, జేసీ స్వర్ణలత, జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటి టెర్రస్ నుంచి ఈల వేయడం లైంగిక వేధింపు కాదు: హైకోర్టు

ముంబై జనవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఇంటి టెర్రస్ నుంచి ఈల వేయడం మహిళ పట్ల లైంగిక వేధింపు కాదని హైకోర్టు తెలిపింది. దంపతులు నమోదు చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇచ్చింది. మహారాష్ట్రలోని అహ్మద్ నగర్‌లో నివాసం ఉండే పొరుగింటికి చెందిన లక్ష్మణ్, యోగేష్, సవితా పాండవ్‌పై ఒక మహిళ, ఆమె భర్త కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యోగేష్ అనే వ్యక్తి తన హుందాతనాన్ని కించపరిచేలా ప్రవర్తించినట్లు ఆ మహిళ ఆరోపించింది. 2021 నంబర్ 28న తనను మొబైల్‌లో వీడియో రికార్డు చేశాడని, దీనిని తన భర్త గమనించినట్లు పేర్కొంది. దీని గురించి ఇంటి యజమానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపింది. తన, కుటుంబ సభ్యుల వీడియో క్లిప్‌లను పొరుగువారికి చూపించి తమ పరువు తీసేలా ప్రవర్తించడంతోపాటు కులాన్ని కించపరిచేలా మాట్లాడినట్లు ఆరోపించింది. అయితే దీని గురించి తాను పట్టించుకోలేదని ఆమె పేర్కొంది.

హైదరాబాద్‌లో సమావేశం కానున్న జీ-20 -స్టార్టప్ 20 ఎంగేజ్‌మెంట్ గ్రూప్

న్యూఢిల్లీ, జనవరి 26: జీ-20 -స్టార్టప్ 20 ఎంగేజ్‌మెంట్ గ్రూప్ ప్రారంభ సమావేశం ఈ వారం హైదరాబాద్‌లో జరగనున్నది. సమావేశానికి జీ-20 సభ్య దేశాల ప్రతినిధులు, పరిశీలకుల దేశాల నుంచి తొమ్మిది మంది ప్రత్యేక ఆహ్వానితులు, బహుళ పక్ష సంస్థల ప్రతినిధులు, భారతీయ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ప్రతినిధులు పాల్గొంటారు.

జీ-20 అధ్యక్ష బాధ్యతలు భారతదేశం స్వీకరించిన తర్వాత ఏర్పాటైన బృందం జనవరి 28-29 తేదీల్లో సమావేశమవుతుంది, రాబోయే సంవత్సరాల్లో జీ-20 దేశాలతో పాటు ప్రపంచ దేశాల్లో వ్యవస్థాపకత, ఆవిష్కరణల రంగాలకు ప్రాధాన్యత ఉంటుందని అంచనా వేసిన నేపథ్యంలో అభివృద్ధికి దోహదపడే విధాన నిర్ణయాలను ఎంగేజ్‌మెంట్ గ్రూప్ సిఫార్సు చేస్తుంది.

స్టార్టప్‌ల అభివృద్ధికి సహకారం అందించడం, స్టార్టప్‌లు,కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులు, ఆవిష్కరణ రంగంలో ఉన్న సంస్థలు, స్టార్టప్ రంగంలో పనిచేస్తున్న సంస్థల మధ్య సమన్వయం సాధించడానికి ప్రపంచ వ్యాప్తంగా పటిష్ట వ్యవస్థను రూపొందించడానికి సమావేశం కృషి చేస్తుంది.

ఈ సందర్భంగా మాట్లాడిన స్టార్టప్ 20 ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చింతన్ వైష్ణవ్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ రంగం కలిగి ఉన్న దేశంగా భారతదేశం గుర్తింపు పొందిందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యత ఉన్న రంగాల్లో వినూత్న స్టార్టప్‌లకు అందించే అంశంలో భారతదేశం అగ్రగామిగా ఉందన్నారు. ఏకాభిప్రాయ-ఆధారిత విధానాల ద్వారా ప్రపంచ స్టార్టప్ రంగం మధ్య సమన్వయం సాధించడానికి, నూతన అవకాశాలు గుర్తించడానికి, ప్రపంచ స్టార్టప్ రంగాల మధ్య అవసరమైన పంచుకునే విధంగా విధానాలు రూపొందించడానికి సమావేశం కృషి చేస్తుందన్నారు.

''ఇంక్యుబేటర్లు , ప్రభుత్వ ఏజెన్సీలు, రంగంలో పనిచేస్తున్న ఇతర సంస్థల మధ్య భాగస్వామ్య ఒప్పందాలు కుదిరేలా చూసేందుకు ప్రయత్నాలు జరుగుతాయి. ఇటువంటి ఒప్పందాల వల్ల జీ-20 సభ్య దేశాలు ,అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు గల దేశాల స్టార్టప్ సంస్థల మధ్య అవగాహన పెరిగి సమాచార మార్పిడి జరిగి సమస్యలు పరిష్కారం అవుతాయి " అని డాక్టర్ చింతన్ వైష్ణవ్ వివరించారు.' స్టార్టప్‌లతో పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు కలిసి పనిచేయడానికి దోహదపడే సహాయక విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది." అని డాక్టర్ చింతన్ వైష్ణవ్ తెలిపారు. స్టార్టప్ - 20లో ఫౌండేషన్, అలయన్స్ టాస్క్‌ఫోర్స్, ఫైనాన్స్ ,ఇన్‌క్లూజన్, సస్టైనబిలిటీ పేరిట మూడు ప్రధాన టాస్క్‌ఫోర్స్‌లు పనిచేస్తాయి.

ఏకాభిప్రాయ-ఆధారిత విధానాల ద్వారా ప్రపంచ స్టార్టప్ రంగం మధ్య సమన్వయం సాధించడానికి, నూతన అవకాశాలను గుర్తించి స్టార్టప్ సంస్థల మధ్య ప్రపంచ వ్యాప్తంగా సమాచార మార్పిడి జరిగేలా చూసేందుకు ఫౌండేషన్ మరియు అలయన్స్ టాస్క్‌ఫోర్స్ కృషి చేస్తుంది. స్పష్టమైన పరిష్కార మార్గాలతో స్టార్టప్ సంస్థలతో కలిసి జీ-20 దేశాలకు చెందిన పరిశ్రమలు పనిచేసేలా చూసేందుకు ఫౌండేషన్ మరియు అలయన్స్ టాస్క్‌ఫోర్స్ ప్రణాళిక రూపొందిస్తుంది. పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు స్టార్టప్‌లతో కలిసి పనిచేయడానికి అవసరమైన సహాయక విధానాలు రూపొందించడం జీ-20 దేశాల నిరంతర సహకారం కోసం ఫౌండేషన్ మరియు అలయన్స్ టాస్క్‌ఫోర్స్ కృషి చేస్తుంది.

స్టార్టప్‌లకు మూలధన పెట్టుబడులు సమకూర్చడం, ప్రారంభ-దశ స్టార్టప్‌లకు ప్రత్యేకంగా ఆర్థిక, పెట్టుబడి వనరులు అందుబాటులోకి తెచ్చి స్టార్టప్‌లకు మూలధనం లభ్యత పెంచడం లక్ష్యంగా ఫైనాన్స్ టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుంది. ప్రపంచ పెట్టుబడి రంగంలో స్టార్టప్‌ల కోసం పెట్టుబడులు ఆకర్షించడానికి అవసరమైన సౌకర్యాలను ఫైనాన్స్ టాస్క్‌ఫోర్స్ కల్పిస్తుంది. జీ -20 సభ్య దేశాలలో స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడానికి ప్రపంచవ్యాప్తంగా అమలు జరుగుతున్న ఉత్తమ విధానాలు ఆధారంగా పటిష్ట వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఫైనాన్స్ టాస్క్‌ఫోర్స్ చర్యలు అమలు చేస్తుంది. పెట్టుబడి సామర్థ్యాన్ని పెంపొందించడానికి అభివృద్ధి చెందుతున్న పర్యావరణ వ్యవస్థలలో అమలు చేయగల విధానాలను రూపొందించడానికి ఫైనాన్స్ టాస్క్‌ఫోర్స్ సహాయపడుతుంది. మహిళల నేతృత్వంలోని స్టార్ట ప్‌లు, సంస్థలకు మరింత సహకారం అందించడానికి అవసరమైన చర్యలను ఇన్‌క్లూజన్, సస్టైనబిలిటీ గుర్తించి అమలు చేస్తుంది. ప్రజల భాగస్వావ్యంతో పనిచేస్తున్న స్టార్టప్‌లకు, ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉన్న ఎన్జీజీ రంగాలపై పనిచేస్తున్న స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి, పని చేస్తున్న స్టార్టప్‌లకు తగిన ప్రచారం కల్పించడానికి ఇన్‌క్లూజన్, సస్టైనబిలిటీ టాస్క్‌ఫోర్స్ విధానాలు రూపొందిస్తుంది.

గ్రామాల అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే అరూరి రమేష్

వరంగల్, జనవరి 26:ఐనవోలు మండలాల పరిధిలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. హాసన్ పర్తి మండలానికి సంబందించి భీమారం డీవీఆర్ గార్డెన్స్ లో, అలాగే ఐనవోలు మండలానికి సంబందించి ఐనవోలు మండల కేంద్రంలో హాసన్ పర్తి, ఐనవోలు మండలాల అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని, అలాగే అభివృద్ధి పనులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. హన్మకొండ జిల్లా పరిధిలోని హాసన్ పర్తి, ఐనవోలు మండలాలలోని ప్రతీ గ్రామంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలనీ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను ఆదర్శ మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాడమే కాకుండా, పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపిపిలు, జడ్పిటీసిలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2022లో రూ.7.37 కోట్ల విలువైన రైల్వే చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని ,11268 మంది నేరస్థులను అరెస్టు చేసిన ఆర్ పి ఎ ఫ్

న్యూఢిల్లీ, జనవరి 26:రైల్వే ఆస్తులకు మెరుగైన రక్షణ ,భద్రత, కల్పించడానికి, రైల్వే ఆస్తుల రవాణాకు ఏవైనా అడ్డంకులను తొలగించడానికి, రైల్వే ఆస్తులకు మెరుగైన రక్షణ ,భద్రతకు దోహదపడే మరే ఇతర చర్య అయినా తీసుకోవడానికి భారత ప్రభుత్వం రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1957,

ఆర్ పి ఎఫ్ చట్టం కింద రైల్వే రక్షక దళం- ఆర్ పి ఎఫ్ - ఏర్పాటు చేసింది. రైల్వే ప్రాపర్టీ (చట్టవిరుద్ధ స్వాధీనం) చట్టం, 1966 నిబంధనల ప్రకారం రైల్వే ఆస్తిపై నేరాల కేసులను పరిష్కరించే అధికారం ఆర్ పి ఎఫ్ కు ఉంది. 2004 నుంచి రైల్వే ప్రయాణికుల భద్రత బాధ్యతలను కూడా ఆర్ పి ఎఫ్ కు అప్పగించారు. రైల్వే ప్రయాణికులు, ప్రయాణీకుల ప్రాంతం ,రైల్వే ఆస్తులను రక్షించడంలో, ప్రజల రైలు ప్రయాణం సులభతరం చేయడంలో, మహిళలు ,పిల్లల అక్రమ రవాణాను నివారించడానికి అప్రమత్తంగా ఉండటం, రైల్వే ప్రాంతాలలో కనిపించే నిరుపేద పిల్లలకు పునరావాసం కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవడంలో ఈ దళం అలుపెరగని కృషి చేస్తోంది. ఈ దళం అత్యధికంగా మహిళలు (9%) ఉన్న కేంద్ర దళంగా ప్రత్యేకత కలిగి ఉంది.

ఆపరేషన్ "రైల్ సురక్ష" - ఈ ఆపరేషన్ కింద, రైల్వే ఆస్తిని రక్షించే ఆదేశం ప్రకారం, ఆర్ పి ఎఫ్ రైల్వే ఆస్తితో సంబంధం ఉన్న నేరాలకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకుంది. 2022 ఏడాదిలో ఆర్ జూతి ఎఫ్ 6,492 రైల్వే ఆస్తి దొంగతనం కేసులను నమోదు చేసింది, ఇందులో 11268 మంది నేరస్థులను అరెస్టు చేసి, రూ .7.37 కోట్ల విలువైన దొంగిలించిన రైల్వే సొత్తును తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

ఆపరేషన్ 'ఉపలబ్ధ్' కింద దళారులపై చర్యలు- రిజర్వ్ డ్ వసతి కోసం రైల్వే టికెట్లను దళారులు పెద్దఎత్తున కొల్లగొడుతుండడం సామాన్యులకు చాలా ఇబ్బందిగా మారింది. కస్టర్మ్ రైల్వే రిజర్వేషన్లను ఆన్ లైన్ లో కార్నర్ చేయడానికి చట్టవిరుద్ధమైన సాఫ్ట్ వేర్ ను ఉపయోగించడం వల్ల సామాన్యులకు కస్టర్మ్ టికెట్ల లభ్యతపై ప్రతికూల ప్రభావం పడింది. రైల్వే టికెట్ల కొనుగోలు, సరఫరా వ్యాపారాన్ని అనధికారికంగా నిర్వహిస్తున్న వ్యక్తులపై ఆర్ పి ఎఫ్ ముమ్మర, నిరంతర చర్యలు తీసుకుంటోంది. ఈ ఆపరేషన్ లో భాగంగా 5179 మంది దళారులను అరెస్టు చేసి, వారిపై 4884 కేసులు నమోదు చేశారు. ఇందులో ఐఆర్సీటీసీకి చెందిన 1021 మంది అధీకృత ఏజెంట్లు అక్రమ మార్గాలను ఉపయోగించి రిజర్వ్ టికెట్లను కార్నర్ చేశారు. 140కి పైగా అక్రమ సాఫ్ట్ వేర్ల డెవలపర్లు, సూపర్ సెల్లర్లు, అమ్మకందారులు , రిటైలర్లను అరెస్టు చేశారు.

ఆపరేషన్ 'నన్హే ఫరిస్టే' కింద పిల్లల రక్షణ- వివిధ కారణాల వల్ల కుటుంబం నుండి తప్పిపోయిన / విడిపోయిన ,సంరక్షణ/ రక్షణ అవసరమైన పిల్లలను గుర్తించడం రక్షించడం అనే ఉదాత్తమైన లక్ష్యాన్ని ఆర్ పి ఎఫ్ చేపట్టింది. రైల్వే మంత్రిత్వ శాఖ 2021 డిసెంబర్ లో రైల్వే కు సంబంధించి ఆపదలో ఉన్న పిల్లల మెరుగైన సంరక్షణ ,రక్షణ కోసం సవరించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ను జారీ చేసింది, ఇది 2022 లో అమలులోకి వచ్చింది. ఎస్ఓపీ ప్రకారం ప్రస్తుతం 143 రైల్వే స్టేషన్లలో సీహెచ్ డి లు పనిచేస్తున్నాయి. తమ కుటుంబం నుండి అనేక కారణాల వల్ల కోల్పోయిన / విడిపోయిన పిల్లలను తిరిగి కలపడంలో నూ, భారతీయ రైల్వేతో సంబంధంలోకి వచ్చిన సంరక్షణ / రక్షణ అవసరమైన పిల్లలను రక్షించడంలో ఆర్ పి ఎఫ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. దీనికి సంబంధించి, రైళ్లు / రైల్వే స్టేషన్లలో సంరక్షణ ,రక్షణ అవసరమైన పిల్లలను రక్షించడానికి భారతీయ రైల్వేలో 'నన్హే ఫారిస్టే' అనే ఇంటెన్సివ్ డ్రైవ్ ప్రారంభించబడింది ఇది అద్భుతమైన ఫలితాలను చూపుతోంది. 2022 ఏడాది లో 17,756 మంది చిన్నారులను

ఆపరేషన్ 'ఎ ఎ హెచ్ టి - ఆర్ పి ఎఫ్' కింద మానవ అక్రమ రవాణాపై చర్యలు - పాన్ ఇండియా రీచ్ ఉన్న జాతీయ ప్రయాణ సంస్థకు కాపలాదారుగా ఉన్న ఆర్ పి ఎఫ్, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దేశం చేస్తున్న పోరాటంలో తన వంతు కర్తవ్యాన్ని భుజాల పై వేసుకుంది. మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కు వ్యతిరేకంగా 'ఆపరేషన్ ఎ ఎ హెచ్ టి ' పేరుతో ఈ దళం ఆపరేషన్ ప్రారంభించింది.

మానవ అక్రమ రవాణాదారుల ప్రయత్నాలను నివారించడానికి సమర్థవంతమైన యంత్రాంగాన్ని కలిగి ఉండటానికి, 2022 లో జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, ఆర్ పి ఎఫ్ కు చెందిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు భారతీయ రైల్వేలో 740 కి పైగా ప్రదేశాలలో పోస్ట్ లెవల్ (ఠాణా స్థాయి) వద్ద పనిచేస్తాయి. గత ఏడాదిలో ఈఆపరేషన్ కింద 194 మంది స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు 559 మందిని స్మగ్లర్ల బారి నుంచి కాపాడారు.

మానవ అక్రమ రవాణాపై సమాచారాన్ని పంచుకోవడం, దాడులు నిర్వహించడం, సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాగస్వామ్యం కోసం బచ్ పన్ బచావో ఆందోళన్ అని కూడా పిలిచే అసోసియేషన్ ఆఫ్ వాలంటరీ యాక్షన్ (నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ కైలాష్ సత్యార్థి ఫౌండేషన్) తో ఆర్ పి ఎఫ్ 06.05.2022 న ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది.

మిషన్ "జీవన్ రక్ష" - హడావుడిలో ప్రయాణీకులు కదులుతున్న రైలు ఎక్కడానికి/ దిగడానికి ప్రయత్నించడం, జారిపడి రైలు చక్రాల కింద పడే ప్రమాదం ఉన్న సంఘటనలు ఉన్నాయి. ఆపదలో ఉన్నవారు ఉద్దేశపూర్వకంగా నడుస్తున్న రైలు ముందు వచ్చి ఆత్మహత్యకు ప్రయత్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ ఆపరేషన్ లో భాగంగా ఆర్పీఎఫ్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నిస్తారు. అలా 2022 లో ఆర్ పి ఎఫ్ సిబ్బంది 852 మంది ప్రాణాలను కాపాడారు.

ఆపరేషన్ "నార్కోస్"- మాదకద్రవ్యాలు యువత ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను ,శ్రేయస్సును కూడా దెబ్బతీస్తాయి. 2019లో ఎన్‌డిపిఎస్ చట్టం కింద సెర్చ్, సీజ్ అరెస్ట్ చేయడానికి ఆర్‌పిఎఫ్‌కి అధికారం లభించింది. రైలు ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా డ్రైవ్‌పై దృష్టి కేంద్రీకరించడానికి, ఆర్‌పిఎఫ్ ఆపరేషన్ నార్కోస్‌ను ప్రారంభించింది .

1081 మంది నేరస్థులను అరెస్టు చేసింది .తదుపరి చట్టపరమైన చర్యల కోసం సాధికారత గల ఏజెన్సీలకు అప్పగించింది. సుమారు రూ. 80 కోట్లు విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసు కోవడం లో విజయం సాధించింది.

ఆపరేషన్ "అమానత్" కింద లగేజీని తిరిగి పొందడం అప్పగించడం - చాలా మంది ప్రయాణీకులు రైలు ఎక్కడానికి లేదా రైలు / స్టేషన్ నుండి బయలుదేరడానికి హడావుడిలో తమ వస్తువులన్నింటినీ తీసుకెళ్లడం మర్చిపోతారు. ఈ ఆపరేషన్ కింద ఆర్ పి ఎఫ్ సిబ్బంది అటువంటి వస్తువులను భద్రపరచడానికి ,వాటిని నిజమైన యజమానికి తిరిగి అప్పగించడానికి సహాయపడతారు. ఈ ఆపరేషన్ లో భాగంగా ఆర్ పి ఎఫ్ రూ.46.5 కోట్ల విలువైన 25500 లగేజీని స్వాధీనం చేసుకుంది.

ఆపరేషన్ 'విలెప్"- వన్యప్రాణులు, జంతువుల భాగాలు ,అటవీ ఉత్పత్తులను అక్రమంగా రవాణా చేయడం ప్రకృతి వ్యతిరేక నేరం. ఆర్ పి ఎఫ్ ఈ సమస్య దృష్టి పెట్టింది. రైల్వేల ద్వారా వన్యప్రాణుల అక్రమ వ్యాపారంలో పాల్గొన్న స్మగ్లర్లపై ఈ ఆపరేషన్ కింద కఠినమైన చర్యలు తీసుకుంటోంది.

గత సంవత్సరంలో 129 నిషేధిత వన్యప్రాణుల అక్రమ వ్యాపారం కేసులు 75 మంది అరెస్టుతో గుర్తించబడ్డాయి. ఈ విభాగం లో డబ్ల్యు సి సి బి. ఇతర వాటాదారులతో ఆర్ పి ఎఫ్ కలసి పని చేస్తోంది.

ఆపరేషన్ 'యాత్రి సురక్ష'- ప్రయాణికులను, వారి వస్తువులను భద్రపరిచేందుకు ఆర్ పి ఎఫ్ అహర్నిశలు శ్రమిస్తోంది. ఈ దిశగా ఆర్ పి ఎఫ్ చేస్తున్న ప్రయత్నాలపై దృష్టి సారించేందుకు 2022లో ఆపరేషన్ యాత్రి సురక్షను ప్రారంభించారు. ఇది అత్యవసర ప్రతిస్పందనను మెరుగుపరచడం ద్వారా సకాలం లో ప్రయాణికుల భద్రతా సంబంధిత ఫిర్యాదులను పరిష్కరించడమే కాకుండా, ప్రయాణీకుల సంబంధిత నేరాల నివారణ ,గుర్తింపు కోసం జి ఆర్ పి తో కలిసి పనిచేస్తుంది.

ఎమర్జెన్సీ రెస్పాన్స్ - ఈ చొరవ కింద రైల్వేల ద్వారా ప్రయాణికుల భద్రత, సురక్షిత ప్రయాణంపై ఆర్ పి ఎఫ్ ప్రత్యేక దృష్టి సారిస్తుంది. టోల్ ఫ్రీ నంబర్ 139 (ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ నెం.112తో ఇంటిగ్రేటెడ్) ,ఇతర సోషల్ మీడియా ఫోరమ్ లు అంటే ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, కూ మొదలైన వాటి ద్వారా కూడా ప్రయాణీకుల భద్రత ఇతర ఫిర్యాదులను స్వీకరించడానికి మరియు పరిష్కరించడానికి 24 గంటలూ.

ఆర్ పి ఎఫ్ కాల్ లో అందుబాటులో ఉంటుంది. ఈ ఏడాదిలో సకాలంలో సెక్యూరిటీ సంబంధిత సహాయం అవసరమైన ప్రయాణికుల రెండు లక్షలకు పైగా కాల్స్ ను ఆర్ పీ ఎఫ్ పరిష్కరించింది.

ప్రయాణీకుల నేరాల నిరోధం -గుర్తింపు: ఈ ఆపరేషన్ కింద, ఆర్ పి ఎఫ్ రైల్వేల ద్వారా ప్రయాణీకుల భద్రత ,సురక్షిత ప్రయాణంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఐపిసి కింద ప్రయాణీకుల సంబంధిత నేరాల కేసులలో ఆర్ పి ఎఫ్ గుర్తించిన కేసులు, అరెస్టు చేసిన వ్యక్తులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం జిఆర్పి / పోలీసులకు అప్పగిస్తారు. ఈ ఏడాదిలో ఆర్ పి ఎఫ్ ఐపిసి కింద వివిధ రకాల ప్రయాణీకుల సంబంధిత నేరాలకు పాల్పడిన 5749 మంది నేరస్థులను అరెస్టు చేసి జిఆర్పి / పోలీసులకు అప్పగించింది. వీరిలో 82 మంది మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడిన వారు, 30 మంది బందిపోట్లు, 380 మంది దోపిడీ దారులు, 2628 మంది దొంగలు, 1016 మంది చైన్ స్నాచర్లు, మహిళలపై నేరాలకు పాల్పడిన వారు 93 మంది ఉన్నారు.

మహిళల భద్రతకు ఆపరేషన్ మహిళా సురక్ష - 2020

యువతా మేలుకో 'మీరేగా' భారత్ భవిత

ఉపోద్ఘాతం:

1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భం, 1950 జనవరి 26న భారతదేశం రిపబ్లిక్ డేగా ఉత్సవం జరుపుకునే శుభసందర్భాలు, అనేక సంవత్సరాలు గడచినప్పటికి వీటి ప్రాముఖ్యత తెలియని యువత సాధారణ సెలవు రోజని, సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తుంటారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలను తృణప్రాయంగా ఎంచిన, ఈ స్వరాజ్యాన్ని సాధించే యజ్ఞంలో సమిధలైన ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు. ఆ మహానుభావులను ఈ శుభదినాన ఎంతమంది స్మరిస్తున్నారు?ఈ జాతీయ సెలవు రోజున ఎంతమంది వారి ఆదర్శాలను మార్గదర్శకాలుగా తీసుకుంటున్నారు. ఈ దేశ స్వాతంత్ర్యం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఏ వ్యవస్థలైనా పూనుకొని సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయన్న సత్యం నిస్సందేహంగ గమనార్హం. అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలామంది యువతకు తెలియదు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం, ఆ తదనంతరం 1950 జనవరి 26 రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. అయితే, దీని వెనుక ఎంత బలమైన కారణం ఉందన్న వాస్తవాన్ని యువత ముందుంచుదాం. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. దాని గురించి ప్రస్తావిద్దాం.

ప్రస్తావన:

లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ ఇంకా అనేకమంది ప్రముఖ నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి గుర్తింపు కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగింది. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి విముక్తమై భారతదేశం స్వతంత్ర దేశమైంది. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీజీ జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించిన 1947 భారత స్వాతంత్ర్యం చట్టం కింద రాజ్యాంగ అధినేతగా 6వ జార్జి ప్రభువు, ఎర్ల్ మౌంట్ బాటన్ గవర్నర్ జనరల్‌గా ఉన్న సమయంలో భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించింది. మన దేశానికి స్వతంత్ర్యానంతరం రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది. దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ అధ్యక్షునిగా బాబా సాహెబ్, అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సభ (తాత్కాలిక పార్లమెంట్)కు సమర్పించగా, దాదాపు రెండేళ్ల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేశారు. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం: 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు. రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది. ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాయటానికే పట్టింది. రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటుగా మారింది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది. మన రాజ్యాంగం యొక్క అసలు ప్రతులు రెండు మాత్రమే ఉన్నాయి, హిందీలో ఒక ప్రతి, ఇంగ్లీష్ లో ఒక ప్రతి ఉన్నాయి, ఆ ప్రతులు పాడవకుండా ఉండేందుకు హీలియం వాయువు నింపిన బ్రీఫ్‌కేసులలో పార్లమెంట్ భవనంలో భద్రపరిచారు, వాటి నకలును ఫోటో కాపీలు మాత్రమే మనకు అందుబాటులో ఉంటాయి.

దానిని ఇంగ్లీష్, హిందీ భాషలలో చేతిరాతతో తయారు చేసి 1950 జనవరి 24న సంతకాలు చేసి ఖరారు చేశారు. అలా తయారైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే "భారత గణతంత్ర" దినం 1950 జనవరి 26. చారిత్రాత్మకంగా ఈ రోజుకు ఉన్న ప్రాముఖ్యం దష్ట్యా జనవరి 26వ తేది గణతంత్ర దినంగా ఎంపిక చేశారు. భారత స్వాతంత్ర్యం పోరాటానికి నాయకత్వం వహించిన 'భారత జాతీయ కాంగ్రెస్' 1930లో 'పూర్ణ రాజ్య' కోసం ప్రకటన చేసి ప్రతి సంవత్సరం జనవరి 26ను పూర్ణ స్వరాజ్య జయంతి దినోత్సవం జరపాలని జాతికి పిలుపునిచ్చింది. మన రాజ్యాంగం జనవరి 26వ తేది ఉదయం 10:18 నిమిషాలకు అమలులోకి వచ్చింది. స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దరిమిలా ఆ నాటి నుండి ప్రతి యేట జనవరి 26, రిపబ్లిక్‌డే భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశమంతటా వాడవాడలా ప్రజలు జాతీయ పతకాన్ని ఎగురవేసి సంబరాలు జరుపుకొంటారు.

చరిత్ర :

భారతదేశం స్వాతంత్ర్యం సాధించటానికి మునుపు ఆంగ్లేయులు పాలిస్తున్న కాలంలో ప్రజలలో ఆభద్రతాభావం, ఆనాడు ప్రభుత్వం పేరు వింటేనే, ప్రజలలో భయం. భయంతో బ్రతుకు నీడుస్తున్న తరుణంలో ప్రజలలో నెలకొనిఉన్న భయాన్ని పోగొట్టటానికే ప్రముఖులైన మహానుభావులు వారంతా కలసికట్టుగా జాతీయ భావంతో గాంధీజీ నాయకత్వంలో నడుం బిగించి నియంతృత్వపు నియమాలను అతిక్రమించి, ప్రజలందరూ సంఘటితంగా ఉద్యమించడంతో, ప్రజలందరూ మేము సైతం అంటూ చేయూత నిచ్చి ముందుకురికారు. అదిగో లక్షల కొలది ప్రజానీకం... రక్తం ఉడుకెత్తించే ఉపన్యాసాలు... వందే మాతరం ... వందే మాతరం అంటూ నినదించారు. వందల ఏండ్లుగా బానిసత్వంలో బాధలు పడుతున్న దేశభక్తులు తమ సర్వస్వం ధారబోసి, స్వాతంత్ర్య సంగ్రామంలో దూకి, సత్యాగ్రహోద్యమాలలో లాటి దెబ్బలు తిని, కారాగారాల్లో ప్రుగ్గి, వురి త్రాళ్లతో ఉయ్యాలలూగి, స్వతంత్ర జాతిగా మనల్ని రూపొందించారు. ఈ దేశం ప్రజలందరి సొత్తు. దీని మీద అధికారం అందరిదీ. ఈ నిజాన్నీ మనం ఆచరణ లో చూపడానికే ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాం. అకుంఠిత దీక్షతో, మట్టి బొమ్మలాంటి మానవాళిలోంచి మహామనీషులను సృష్టించి, జాతికి వీరరసం మెక్కించి, అమితమైన చతురతతో, అనన్యసామాన్య సమయస్ఫూర్తితో కుటిలనియంతల విదేశీపాలన నంతం చేసిన కర్మవీరులు ఛత్రపతి శివాజీ, రాణా ప్రతాప్ వంటి మహావీరులెందరో... ఒకటి కాదు, రెండు కాదు 18 ఏండ్లు పోరాటం సాగించి అజ్ఞానాంధకారం మునిగియున్న భారతీయులలో విజ్ఞానకాంతుల్ని, విభజించి పాలించిన ఆంగ్లేయుల కుటిలనీతిని అంతమెందించడానికి దేశమంతా గాంధీమహాత్ముడి అడుగుజాడల్లో నడిచింది. ఆయన పిలుపు నిస్తే స్పందించింది. ఆదేశిస్తే శిరసావహించింది. నూలు వడికింది. ఖద్దరు కట్టింది. జైలు బాట పట్టింది. ప్రాణ త్యాగాలకు సిద్ధపడింది. అపూర్వ సత్యాగ్రహ సమరంలో, అహింసా విధానంతో అంతం చేసి, మన దేశానికి 1947 ఆగష్టు 15 తేదీన స్వాతంత్ర్యం సాధించుకున్నాం. అటుపిమ్మట భారత ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వసత్తాక, స్వామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి, 1949 నవంబర్ 29 న మన రాజ్యాంగ పరిషత్తులో ఎంపిక చేసికొని శాసనంగా, మన రాజ్యాంగాన్ని ఏర్పాటుకు విదేశీ ప్రభుత్వాల నుండి మన దేశానికి ప్రజలకు అనుకూలమైనటువంటి విధానాలనం ప్రాతిపదికగా తీసుకున్నట్లుగా పేర్కొనడం జరిగింది. అవి ప్రాథమిక హక్కులు – అమెరికా, ఫెడరల్ సిస్టం–ఇంగ్లండు, ఎమర్జెన్సీ విధానం – జర్మనీ, ఆదేశ సూత్రాలు – ఐర్లండ్, రాజ్యాంగ సవరణ – దక్షిణాఫ్రికా ఎలెక్టడ్ ప్రెసిడెంట్ – ఐర్లండు మొదలైన వాటి నుండి మన దేశానికీ ఆ నాటి మన దేశ ప్రజలకు అనువైన ప్రమాణాలను ఆధారంగా చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. 1950 జనవరి 26 గురువారం ఉదయం పది గంటల 18 నిమిషాల సమయంలో మన భారతదేశం సర్వ సత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటితమైనది. ఎనిమిది నిమిషాల పాటు హర్షధ్వానాల అనంతరం 10 గంటల 26 నిమిషాలకు భారతదేశ తొలి అధ్యక్షుడుగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం చేసారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులకు మన రాజ్యాంగం రూపురేఖలు దిద్దుకున్నది. మొదట మన రాజ్యంగంలో 395 ప్రకరణలు, 8 షెడ్యూళ్లతో తయారు చేశారు. ప్రస్తుతం మన రాజ్యంగంలో 444 ప్రకరణలు, 12 షెడ్యూళ్లతో ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటిగా గుర్తింపు పొందడం గమనార్హం.

కేంద్ర/రాష్ట్రాలలో రిపబ్లిక్ డే వేడుకలు:

ఆ నాటి నుండి ప్రతి ఏటా జనవరి 26 తేదీన "రిపబ్లిక్ డే" (గణతంత్ర దినోత్సవాన్ని) దేశవ్యాప్తంగా ప్రభుత్వం అన్ని కేంద్ర/రాష్ట్రాలలోని ప్రభుత్వ కార్యాలయలలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ప్రజలంతా భాగస్వాములై అంబరాన్నంటే సంబరాలను జరుపుకుంటారు. జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవు దినంగా ప్రకటిస్తారు. దేశరాజధాని న్యూఢిల్లీలో గౌరవనీయులైన దేశ ప్రథమపౌరుడు "రాష్ట్రపతి" జెండా ఎగరేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్‌లో దేశంలోని రాష్ట్రాలన్నీ, ఎవరికివారు పోటిపడుతూ ప్రభుత్వ ప్రాతినిధ్యం వహించే శాఖలను ప్రతిబింబేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ నిర్వహిస్తారు. 2015 రిపబ్లిక్ డే కు ముఖ్య అతిథిగా అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అమెరికా అధ్యక్షుడు పాల్గొనడం విశేషంగా పేర్కొనవచ్చు. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా, రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్ పేరేడ్ నిర్వహిస్తారు. రిపబ్లిక్ డే రోజు ప్రతి భారతీయుడి హృదయం స్వాతంత్ర్యం సాధించిన అమృత ఘడియలను ఆస్వాదిస్తూ, ఉప్పొంగి అంబరాన్ని తాకే సంబరాలతో సందడి చేస్తుంటారు. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులలో విద్యార్థిదశ నుండి జాతీయస్ఫూర్తి నింపే కార్యక్రమాలను, ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో జండా వందనం నిర్వహిస్తూ, మొత్తం దేశంలోని ప్రజలంతా ఆనందంగా "రిపబ్లిక్ డే" ఉత్సవాన్ని జరుపుకుంటారు. ఆనాటి సంఘటనలను, మహనీయులను స్మరించుకుంటారు. అయితే! అంతటితో సరిపోతుందా? ఆ సంఘటనలనుండి మనం నేర్చుకోవలిసినది ఏమిటి? అన్నది తెలుసుకోవలసిన అవశ్యకత ముఖ్యంగా యువతకు ఎంతైనా ఉంది.

యువతకు గాంధీజీ స్ఫూర్తి అవశ్యకత:

గాంధీమహాత్ముని మార్గదర్శనం యువతకు స్ఫూర్తివంతం కాగలిగితే, ఆయన అడుగుజాడలు, సిద్ధాంతాలు పాటిస్తూ, ఇన్ని ఏండ్ల స్వతంత్ర భారతంలో గాంధీయిజం ఆనవాళ్లు కనబడుతున్నాయా? మతం పేరుతో జరుగుతున్న మారణ హోమాల్ని అరికట్టగలిగితే భారతదేశం భవిష్యత్ శాంతియుతమవుతున్నది సత్యం. నాడు గాంధీజీ స్వాతంత్రోద్యమ పోరాటంలో, చేయని తప్పుకు శిక్ష విధించుకుని నిరాహారదీక్ష చేసావు. నిద్రమానుకున్నావు. పాదరక్షలు ధరించకూడదని నియమం పెట్టుకుని ముళ్లబాటలో రాళ్లదారిలో ఎన్నో మైళ్ళు నడిచావు. మహాత్మా నీ నాయకత్వంలో స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న దేశంలో నీ ఆలోచనలు ఆచరణలో అణుమాత్రం కూడా నేడు కనిపించకుండా పోయాయి. నువ్వు పాటించిన విలువలకు తిలోదకాలు ఇచ్చేసారు. ఈ దేశానికి నీ పేరు కావాలి. ఓట్లు పడటానికి. నీ బోధనలు కావాలి. వేదికల మీద. నిన్ను బొమ్మగా ఆరాధించానికే తప్ప ఆచరించడానికి మనస్సు రావడం లేదు మాకు. మా నాయకుల లక్ష్యం ఒకటే. ఎన్నికల్లో గెలవడం, ఎన్ని కోట్లు ఖర్చు అయినా సరే, ఎంత మద్యం పోయించి అయినా సరే, ఎన్ని అబద్ధాలు చెప్పి అయినా సరే, కులాలుగా, మతాలుగా ఒక్కొక్క వర్గంగా చీల్చి, విద్వేషాలు రగిలించి, విడగొట్టి ఓట్లు సంపాదించడమే ప్రామాణికం తప్ప, నేడు జాతి మొత్తం కులాలుగా, మతాలుగా. విడిపోయిన పట్టదు మహాత్మా!... ఎంత నీచానికైనా పడిగట్టి ఎన్నికలలో గెలవాలి, గెలిచి తీరాలి. ఆ పైన అవినీతి సామ్రాజ్యం నిర్మించుకోవాలి. తరాలు, తరాలు తరగని సంపదలకు వారసులు కావాలి. రోజుకో రైలు పట్టాలు తప్పి ప్రమాదాలు జరుగుతున్నా, నిమిషానికో రోడ్డు ప్రమాదం, ప్రారంభోత్సవానికి ముందే వంతెనలు ఆనవాళ్లు కూడా మిగలకుండా కూలిపోతున్నా అవేమి మాకు పట్టవు మహాత్మా! మా నేతల నీతి తిడితే తిట్టనివ్వండి. నవ్వితే నవ్వనివ్వండి. మా వాటాలు మాకు కావాలి. మా అవినీతి సంచులు నిండాలి. ఇది మా నేతల నీతి. అదుపులేని అవినీతి దేశం హద్దులు మరింత దాటక ముందే మహాత్మా! మాలో మీ స్ఫూర్తి నింపండి. మీ అడుగుజాడల్లో మేము నడిచేందుకు నేటి భారత్ భవితకు యువతీ/యువకులమైన మమ్మలను ఆశీర్వదించు మహాత్మా! రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

జై భారత్! జై హింద్!

-శారదా శృంగేరి
94902 61119

బస్ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన బాజిరెడ్డి గోవర్ధన్

హైదరాబాద్, జనవరి 26:హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో గురువారం గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (టీఎస్ఆర్టీసీ) చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. సంస్థ ఎండీ వీసీ సజ్జనార్, ఐపీఎస్ తో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. అనంతరం టీఎస్ఆర్టీసీని ఆదరిస్తోన్న ప్రజలకు, సంస్థ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న సిబ్బందికి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ప్రతి పౌరుడు దేశ పురోభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ నేతృత్వంలో అనేక వ్యూహాత్మక కార్యక్రమాల వల్ల టీఎస్ఆర్టీసీలో గుణాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఇది మంచి పరిణామమని చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సంస్థ అన్ని విభాగాల్లో అసాధారణ వృద్ధిని నమోదు చేసుకుందని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతికి 11 రోజుల్లోనే 2.82 కోట్ల మంది ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామని గుర్తు చేశారు. సిబ్బంది చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

సమిష్టి కృషితో గత ఏడాది దాదాపు రూ.1338 కోట్ల మేర నష్టాన్ని తగ్గించగలిగామన్నారు. వ్యూహరచనతో ముందుకు వెళ్లడం వల్లే మంచి ఫలితాలు వస్తున్నాయని వివరించారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ పెద్ద పీట వేస్తోందని, గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ద్వారా 300మంది ప్రాణాలను కాపాడగలగడమనేది గొప్ప విషయమన్నారు. టీఎస్ఆర్టీసీ ఆర్థికంగా ఇబ్బందులు ఎదర్కొంటున్నప్పటికీ.. ఉద్యోగులకు 5 డీఏలను చెల్లించామని గుర్తు చేశారు. డీఏల ద్వారా రూ.4వేల నుంచి 5 వేల వరకు సిబ్బంది జీతాలు పెరిగాయని చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నామని గుర్తుచేశారు. 4170 బస్సుల్లో ట్రాకింగ్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పర్యాటకుల కోసం హైదరాబాద్ దర్శన్, బొగ్గు గనులను సందర్శించేందుకు సింగరేణి దర్శన్ పేరుతో ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు.

చినజీయర్ స్వామి కి పద్మ భూషణ్, కీరవాణి కి పద్మశ్రీ పురస్కారం

హైదరాబాద్, జనవరి 26:ఢిల్లీ – రిపబ్లిక్ డే సందర్భంగా పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను ఈ అత్యున్నత పురస్కారాలకు కేంద్రం ఎంపిక చేసింది. ఈ ఏడాదికి గాను మొత్తంగా 106 పద్మ పురస్కాలు ప్రకటించిన కేంద్రం.. వీటిలో ఆరుగురిని పద్మవిభూషణ్, తొమ్మిది మందిని పద్మభూషణ్, 91మందిని పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 12మందిని పద్మ పురస్కారాలు వరించాయి. తెలంగాణ నుంచి ఆధ్యాత్మిక విభాగంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చినజీయర్ స్వామి; కమలేశ్ డి పటేల్ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికయ్యారు. అలాగే, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణిని పద్మశ్రీ వరించింది.

తెలంగాణ నుంచి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన వారిలో మోదడుగు విజయ్ గుప్తా(సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలు); హనుమంతరావు వనువులేటి(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి (సాహిత్యం, విద్య) ఉండగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి (కళలు)గణేశ్ నాగప్ప కృష్ణరాజనగర; అబ్బారెడ్డి నాగేశ్వరరావు; (సైన్స్ అండ్ ఇంజినీరింగ్); సీవీ రాజు, కోట సచ్చిదానంద శాస్త్రి (అర్ట్); ;సంకురాత్రి చంద్రశేఖర్ (సామాజిక సేవ); ప్రకాశ్ చంద్రసూద్ (సాహిత్యం, విద్య విభాగంలో) లు ఉన్నారు

మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి - లోకేష్ కుమార్

హైదరాబాద్, జనవరి 26:నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు జిహెచ్ ఎంసి కృషి చేస్తున్నదని కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్ తెలిపారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో చేరుకోవాల్సిన గమ్యస్థానానికి సకాలంలో చేరే విధంగా రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఎస్.ఆర్.డి.పి ద్వారా 42 పనులు చేపట్టగా ఇప్పటి వరకు 31 పనులు పూర్తయ్యాయని తెలిపారు. అందులో 18 ఫ్లై ఓవర్లు, 5అండర్ పాసులు, 7 ఆర్ ఓ బి, ఆర్ యు బి లు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. మిగతా 11 పనులన్నింటిని వచ్చే సంవత్సరం జనవరిలో పూర్తి కానున్నాయన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన రవాణా ఏర్పాటు, నిర్వహణ కోసం సి.ఆర్.ఎం.పి ద్వారా 811.96 కిలోమీటర్ల రోడ్డు నురీ కార్పెట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 744.46 కిలోమీటర్లను రీ–కార్పెట్ చేయడం జరిగిందని తెలిపారు.

లోతట్టు ప్రాంతాల్లో నివసించే నగర వాసులకు వరద ముంపు పరిష్కారానికి జిహెచ్ఎంసి పరిధిలో రూ.733 కోట్ల అంచనా వ్యయంతో 35 పనులను చేపట్టడం జరిగిందన్నారు. అందులో ఇప్పటి వరకు 8 పనులు పూర్తి కాగా మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నగరవాసులకు మౌలిక సదుపాయాలుకల్పించే భాగంగా వివిధ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా అంతర్గత రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్ లు, నాలా పూడికతీత, కమ్యూనిటీ హాల్స్ కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు, అన్ని మతాల స్మశాన వాటికల అభివృద్ధికి ఈ సంవత్సరంలో రూ.2250.27 కోట్ల అంచనా వ్యయంతో 10,021 పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందులో ఇప్పటి వరకు 4225 పనులు పూర్తి కాగానే మిగతా పనులు వివిధ ప్రగతి దశ లోఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శ్రీతిఓజా, ప్రియాంక అలా, యాదగిరిరావు, కృష్ణ, కెన్నడీ, ఇ.వి.డి.ఎం డైరెక్టర్ విశ్వజిత్ కంపాటి, ఈ.ఎన్.సి జియా ఉద్దీన్, సిసిపి దేవేందర్ రెడ్డి, సి.ఇ దేవానంద్, అడిషనల్ సిపి శ్రీనివాస్, హౌసింగ్ ఓ.ఎస్.డి సురేష్ కుమార్, ఎస్.ఇ లు దత్తు పంతు, విద్యాసాగర్, జాయింట్ కమిషనర్లు శశిరేఖ, సంధ్య, సెక్రటరీ లక్ష్మి, మేయర్ ఓ.ఎస్.డి విజయకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న.. నారా లోకేశ్

తిరుపతి, జనవరి 26:తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు నారా లోకేశ్.ఆయన రాక సందర్భంగా తిరుపతిలో కోలాహలం నెలకొంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తిరుపతి చేరుకున్నారు. తిరుమల స్వామి వారిని దర్శించుకున్న లోకేశ్.. కుప్పం చేరుకుని రాత్రికి ఆర్ అండ్ బీ అతిథిగృహంలో బస చేస్తారు. యువగళం పేరుతో పాదయాత్ర తలపెట్టారు టీడీపీ నేత, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ..రేపు మధ్యాహ్నం 12 గంటలకు కుప్పం మునిసిపాలిటీ లక్ష్మీపురంలోని వరదరాజులు దేవాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభిస్తారు. కమతమూరు రోడ్డులో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు.

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి, జనవరి 26: (నేటి నిజం ప్రతినిధి): 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ టి.ఉషావిశ్వనాథ్ జాతీయ జండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేసారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. 1950 జనవరి 26న భారత రాజ్యాగం అమలులోకి వచ్చిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరం ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యంగ రచనలో అంబేద్కర్ కృషి మరువలేనిదని, భారత రాజ్యంగ విశిష్టతను ప్రతి పౌరుడు తెలుసుకొని, మహనీయుల బాటలో నడవాలని, ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్రారెడ్డి, యన్.జనార్దన్ ఎఆర్ డీఎస్పీ, మహేష్ గౌడ్, ఎస్.బి.ఇన్స్పెక్టర్స్ లాలూ నాయక్ , డ